నగరంలో ఆయుధాలు స్వాధీనం

- ట్రావెల్ ఏజెన్సీలో పనిచేస్తున్న వ్యక్తి నుంచి రివాల్వర్, పిస్టల్, రెండు బుల్లెట్స్ సీజ్

... వివరాలు మెయిన్ 3వ పేజీలో



పోలీసులు సీజ్ చేసిన ఆయుధాలు

దాతల కోసం ఎదురుచూపులు



ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ కోసం వేలాది మంది నిరీక్షణ

- రిజిస్ట్రేషన్స్‌కు అనుగుణంగా పెరగని దాతల సంఖ్య
- రోగులకు తప్పని ఇబ్బందులు
- జీవన్‌ధాన్‌లో 3,409 మంది రిజిస్ట్రేషన్
- లివర్‌కు 1,010, కిడ్నీకి 2,325, హార్ట్‌కు 62, లంగ్స్ కోసం 12 మంది నిరీక్షణ
- రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిదేళ్లలో 3,343 మంది రోగులకు అవయవ మార్పిడి

(విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి)

రాష్ట్రంలో అవయమార్పిడి కోసం ఎదురుచూస్తున్న రోగుల సంఖ్య క్రమేణా పెరుగుతోంది. గతంలో ఎన్నడూ లేని విధం గా అవయవాల కోసం దరఖాస్తు (రిజిస్ట్రేషన్) చేయించుకుం టున్న వారి సంఖ్య రెట్టింపవుతోంది. ఏటా పదుల సంఖ్యలో రోగులు ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ కోసం జీవన్‌ధాన్‌లో దర ఖాస్తు చేసుకుంటున్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న వారి సంఖ్యకు అనుగుణంగా అవయవాల లభ్యత లేకపోవడంతో రోగులకు నిరీక్షణ తప్పడం లేదు. అవయవ మార్పి డికి అవకాశం లేకపోవడంతో దీర్ఘకాలిక వైద్యమే శరణ్యమవుతోంది. అంతేకాక సకాలంలో మార్పిడి జరగక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా కిడ్నీ, లివర్, గుండె సంబంధిత వ్యాధులు బారినపడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. వీరిలో చాలా మందికి అవయవ మార్పిడి శస్త్రచికిత్స అవసరం. ఈ విధా నాన్ని పర్యవేక్షిస్తున్న జీవన్‌ధాన్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకుం టున్న రోగుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఏటా సుమారు 200 మంది రోగులు దరఖాస్తు చేస్తున్నారంటే పరిస్థితి ఏస్థాయిలో ఉందో తెలుస్తోంది. ఆయా వ్యాధుల బారినపడుతున్న వారిలో రెండు నుంచి మూడు శాతం మం దికి మాత్రమే అవయవ మార్పిడి అవసరం ఏర్పడుతోంది. అయినప్పటికీ పదుల సంఖ్యలో దరఖాస్తులు రావడం వ్యాధు ల తీవ్రతకు అద్దం పడుతోందని నిపుణులు చెబుతున్నారు.

పెరుగుతున్న కిడ్నీ, లివర్ బాధితులు..

కిడ్నీ, లివర్ వ్యాధుల బారినపడుతున్న వారి సంఖ్య గణ నీయంగా పెరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా చిన్న వయసులోనే ఈ సమస్యలు పెరుగుతున్నాయి. ఆహార అలవాట్లు, ఆల్కహాల్, స్మోకింగ్ వంటి దురలవాట్ల కారణంగా బాధితులు పెరుగుతున్నారు. వీరిలో చాలా మందికి చిన్న వయసులోనే అవయవాలు డ్యామేజ్ అవుతున్నాయి. దీర్ఘకా లం చికిత్స అందించినా ప్రయోజనం లేకపోవడంతో అవయవ మార్పిడి శస్త్రచికిత్స చేయాల్సి వస్తోంది. ఈ తరహా శస్త్రచికి త్సలు అవసరమవుతున్న వారిలో దాదాపు 50 శాతం మంది 40 ఏళ్లలోపు వారే కావడం ఆందోళన కలిగిస్తోంది.

దాతల కోసం ఎదురుచూపులు

ఎంతోమంది బాధితులకు కుటుంబసభ్యుల ఆర్గాన్స్ సరిపడక అవయవదాతలు కోసం ఎదురు చూడాల్సి వస్తోంది. 2015 నుంచి 2019 వరకు లివర్ కోసం 1,010 మంది రోగులు దరఖాస్తు చేసుకోగా, కిడ్నీ కోసం 2,325 మంది, గుండె మార్పిడి కోసం 62 మంది, ఊపిరితిత్తుల మార్పిడి కోసం 12 మంది ఎదురు చూస్తున్నారు. వీరి బ్లడ్ గ్రూపు, ఇతర వైద్య పరమైన అంశాలు సరిపడిన తరువాత బ్రెయిన్‌డెడ్ అయిన వారి నుంచి సేకరించిన అవయవాలను జీవన్‌ధాన్‌లో రిజిస్టర్ చేసుకున్న వారి జాబితా ప్రకారం అందిస్తారు.

రెండు రకాలుగా అవయవదానం

అవయవమార్పిడి శస్త్ర చికిత్సలను రెండు విధాలుగా చేస్తారు. వీటిలో ఒకటి కెడావర్, రెండోది లైవ్. కెడావర్ అంటే ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడిన వ్యక్తి బతికే చాన్స్ లేద ని (బ్రెయిన్ డెడ్) వైద్యులు నిర్ధారించిన తరువాత కుటుంబ సభ్యుల ... మిగతా 6వ పేజీలో

దరఖాస్తులు పెరిగాయి



అవయవాల కోసం దరఖాస్తు చేసుకుంటున్న వారి సంఖ్య పెరుగుతోంది. గతంలో ఏటా పది నుంచి 20 దరఖాస్తులు వస్తుండేవి. ఇప్పుడు ఆ సంఖ్య పెరిగింది. అందుకు అను గుణంగా దాతల సంఖ్య పెరగడం సానుకూల అంశం. అవయవదానంపై ప్రజల్లో మరింత అవగాహన రావాలి. అప్పుడే ఏళ్లుగా ఎదురుచూస్తున్న దీర్ఘకాలిక రోగులకు మేలు చేకూర్చేందుకు అవకాశం ఉంటుంది. గత రెండు నెలల్లో 30 మందికి అవయవమార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించాం. గతంలో ఎన్నడూ ఈ స్థాయిలో చేసిన దాఖలాలు లేవు.

- డాక్టర్ కె.రాంబాబు, జీవన్‌ధాన్ కో-ఆర్డినేటర్



మరో రెండు సీట్లకు జనసేన అభ్యర్థులు ఖరారు



పెందుర్తికి పంచకర్ల, ఎలమంచిలికి సుందరపు

- అనకాపల్లికి కొణతాల రామకృష్ణ పేరును గతంలోనే ప్రకటించిన అధిష్ఠానం
- పెండింగ్‌లో విశాఖ దక్షిణ నియోజకవర్గం



పంచకర్ల రమేష్‌బాబు, సుందరపు విజయకుమార్

విశాఖపట్నం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): పొత్తులో భాగంగా ఉమ్మడి విశాఖ జిల్లాలో జనసేన పార్టీకి కేటాయించిన నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలకుగాను మరో రెండు నియోజకవర్గాలకు అభ్యర్థులను పార్టీ అధిష్ఠానం ఆదివారం ప్రకటించింది. అనకాపల్లి నుంచి కొణతాల రామకృష్ణ పేరును మొదటి జాబితాలోనే వెల్లడించగా, తాజాగా విడుదల చేసిన మరో జాబితాలో పెందుర్తి నుంచి పంచకర్ల రమేశ్‌బాబు, ఎలమంచిలి ... మిగతా 6వ పేజీలో

ఎంపీ స్థానాలకు కూటమి అభ్యర్థులు వీరే


- అనకాపల్లికి సీఎం రమేశ్, అరకుకు కొత్తపల్లి గీత



సీఎం రమేశ్ కొత్తపల్లి గీత

- ప్రకటించిన బీజేపీ అధిష్ఠానం - 6లో

'దక్షిణ'పై ఉత్కంఠ



వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): రానున్న ఎన్నికల్లో జనసేన తరఫున పోటీచేసే అభ్యర్థుల జాబితాలో విశాఖ దక్షిణ నియోజకవర్గం నుంచి వంశీకృష్ణ శ్రీనివాస్ పేరు లేకపోవడం పార్టీవర్గాల్లో చర్చకు దారితీసింది. వైసీపీ నుంచి జనసేనలోకి వచ్చిన వంశీకృష్ణ శ్రీనివాస్‌కు విశాఖ దక్షిణ సీటు కేటాయిస్తానని జనసేన అధినేత హామీ ఇవ్వడంతో పాటు కొద్దిరోజుల కిందట మంగళగిరిలో ధ్రువీకరణ పత్రం కూడా అందజేశారు. దీంతో నియోజక వర్గంలో వంశీ విస్తృత ప్రచారం చేస్తున్నారు. కాగా నియోజకవర్గంలోని కొందరు జనసేన నేతలు వంశీకి వ్యతిరేకంగా ఆందోళనలు నిర్వహించడం కలకలం రేపింది. దీనిపై ఇరువర్గాలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో దక్షిణ సీటును పెండింగ్‌లో పెట్టడం వంశీతో పాటు కేడర్‌లో ఉత్కంఠకు దారితీసింది. పెండింగ్‌కు కారణాలపై నేతలెవరూ మాట్లాడడంలేదు. వివాదాల మధ్య దక్షిణ స్థానంపై పవన్ కల్యాణ్ ఏ నిర్ణయం తీసుకుంటారోనని అంతా ఎదురు చూస్తున్నారు.

ఐపీఎల్ టికెట్లకు ఫుల్ డిమాండ్

- ఆన్‌లైన్‌లో హాట్‌కేకుల్లా విక్రయం
- ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ మ్యాచ్ టికెట్లకు ఎగబడిన అభిమానులు
- చెన్నైతో మ్యాచ్‌కు మరింత పోటీ!



విశాఖపట్నం (స్పోర్ట్సు), మార్చి 24: నగరంలోని ఏసీఏ వీడీసీఏ స్టేడియంలో జరగనున్న ఐపీఎల్ మ్యాచ్‌ల ఆన్‌లైన్ టికెట్ల అమ్మకాలకు క్రీడాభిమానుల నుంచి అనూహ్య స్పందన లభించింది. ఏప్రిల్ 3న ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కత్తా నైట్ రైడర్స్ మధ్య జరగనున్న మ్యాచ్‌కు ఆదివారం పేటీఎం ఇన్‌సైడర్ వెబ్‌సైట్ ద్వారా టికెట్ల అమ్మకాలను చేపట్టారు. కాగా విక్రయాలు ప్రారంభించిన కొద్ది సేపటికే హాట్‌కేక్‌ల్లా అమ్ముడైపోయాయి. యాప్‌లో ముందుగానే సైనప్ అయి ఉన్నవారు ఎగబడి కొనుగోలు చేశారు. దీంతో కొద్దిసేపటికే పేటీఎం ఇన్‌సైడర్ వెబ్‌సైట్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ కోల్‌కత్తా నైట్ రైడర్స్ మ్యాచ్ టికెట్లకు సంబంధించి అన్‌అవేలబుల్ చూపింది. కాగా ఢిల్లీ క్యాపిటల్స్-చెన్నై సూపర్‌కింగ్స్ మధ్య ఈనెల 31న జరిగే మ్యాచ్‌కు అత్యంత డిమాండ్ ఏర్పడగా.. ఢిల్లీ క్యాపిటల్స్-కోల్‌కతా నైట్ రైడర్స్ మ్యాచ్‌కు కూడా హాట్‌కేకుల్లా టికెట్లు అమ్ముడైపోవడం విశేషం. ఈ నేపథ్యంలో ఢిల్లీ క్యాపిటల్స్-చెన్నై సూపర్‌కింగ్స్ మ్యాచ్‌కు టికెట్ల అమ్మకాలు ప్రారంభిస్తే..క్రీడాభిమానులు వెబ్‌సైట్‌లో ఏ స్థాయిలో పోటీపడనున్నారో స్పష్టమవుతోంది.

ఐదేళ్ల తర్వాత విశాఖకు ధోనీ

దాదాపు ఐదేళ్ల తర్వాత ధోనీ విశాఖలో మ్యాచ్ ఆడనున్న నేపథ్యంలో ... మిగతా 6వ పేజీలో

రంజాన్ వేళలు

ఇఫ్తార్ (సోమ)	6.12
సహరి (మంగళ)	4.41

పంచాయతీలు నిర్వీర్యం!

- వైసీపీ పాలనలో కనిపించని గ్రామ స్వరాజ్యం
- సచివాలయ వ్యవస్థతో ఉత్సవ విగ్రహాల్లా మారిన సర్పంచ్‌లు
- రాష్ట్ర ఖజానాలోకి కేంద్ర ఆర్థిక సంఘం నిధులు
- విద్యుత్ బిల్లుల పేరిట మళ్లింపు
- కనీస వసతులకు దూరంగా గ్రామాలు



విశాఖపట్నం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): పంచాయతీలు పటిష్టంగా ఉంటేనే గ్రామ స్వరాజ్యం సిద్ధిస్తుందని మహాత్మాగాంధీ చేసిన ప్రకటనతో రాజ్యాంగంలో ఈ వ్యవస్థకు అగ్రతాంబూలం లభించింది. అయితే రాష్ట్రంలో వైసీపీ అధికారంలో వచ్చిన తరువాత గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి, ప్రభుత్వ సాయంతో వాటిని అమలుచేసి, దేశానికి పట్టు గొమ్మలుగా తీర్చిదిద్దాల్సిన పంచాయతీ ప్రథమ పౌరులు (సర్పంచులు) ఉత్సవ విగ్రహాలుగా మారిపోయారు. సచివాలయ వ్యవస్థతో సర్పంచుల అధికారాలతో పాటు నిధులను కూడా లాగేసుకున్న సర్కారు... వలంటీర్లను అందలమెక్కించి పంచాయతీ వ్యవస్థను చంపేసిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ప్రజలు నేరుగా ఎన్నుకున్న సర్పంచ్‌లకు విలువ లేకుండా చేసి, గ్రామ సచివాలయ వ్యవస్థతో పాటు వలంటీర్ల నియామకంతో పంచాయతీ సర్పంచులు ఉత్సవ విగ్రహాలుగా మిగిలారు. దీనికితోడు కేంద్ర ఆర్థిక సంఘం నిధులను దారిమళ్లించి, విద్యుత్ బకాయిల పేరిట జమ చేసుకోవడంతో గ్రామాల్లో వీధి దీపాలు కూడా వేయించలేని దుస్థితిలోకి వెళ్లిపోయారు. జమ చేసుకున్న నిధులకు సర్కారు లెక్కలు కూడా చెప్పకపోవడం విశేషం. నిధుల లేమితో పంచాయతీల్లో పాలన పూర్తిగా పడకేసింది. ఈ నేపథ్యంలో కేంద్రం జోక్యం చేసుకుని ఆర్థిక సంఘం నిధులను నేరుగా పంచాయతీ ఖాతాల్లో జమ చేసేందుకు వీలుగా ప్రత్యేకంగా బ్యాంకు ఖాతాలు తెరిపించింది. దీంతో గత నాలుగు నెలలుగా నిధులు జమవుతున్నాయి.

జిల్లాలోని పెందుర్తి, ఆనందపురం, భీమిలి, పద్మనాభం మండలాల పరిధిలో 79 గ్రామ పంచాయతీలున్నాయి. మొత్తం 1,82,265 మంది జనాభా ఉన్నారు. నగరానికి ఆనుకుని ఉండడంతో సాధారణంగా కొన్ని పంచాయతీలకు ఎక్కువ ఆదాయం వస్తుంటుంది. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత 2019లోనే సచివాలయాలు, వలంటీరు వ్యవస్థ ఏర్పాటయ్యాయి. సచివాలయాలు గ్రామ పంచాయతీల పరిధిలోనే పనిచేస్తాయని ప్రకటించిన ప్రభుత్వం ఆ తరువాత వాటిని తమకు అనుకూలంగా మార్చేసుకుంది. ప్రభుత్వ పథకాలపై పెత్తనం వలంటీర్లకు కట్టబెట్టి, గ్రామాల్లో వారిని హీరోలను చేసింది. లబ్ధిదారుల ఎంపికలో వారికే ముఖ్యపాత్ర అప్పగించింది. సచివాలయ సిబ్బందిని కేవలం పర్యవేక్షణకే పరిమితం చేసింది. వీటితో పాటు ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాల జారీ, కొత్త పథకాలకు దరఖాస్తులతో పాటు అధికారుల సమీక్షల్లోనూ వలంటీర్లదే హవా. గ్రామాల్లో ... మిగతా 6వ పేజీలో

నిధులు, విధుల కోసం పోరాటం



పంచాయతీలను ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. కేంద్రం ఇచ్చే ఆర్థిక సంఘం నిధులను విద్యుత్ బకాయిల పేరిట లాగేసుకున్న ప్రభుత్వం, వాటికి సంబంధించి బిల్లులు ఇంతవరకు ఇవ్వలేదు. తాజాగా విద్యుత్ బిల్లులు చెల్లించాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నారు. నిధుల మళ్లింపులో ఏకపక్షంగా వ్యవహరించిన ప్రభుత్వం, సర్పంచ్‌ల విధులు లాగేసుకోవడం దారుణం. సర్పంచ్ విధులను సచివాలయం, వలంటీర్లకు అప్పగించారు. నిధులు, విధులపై రాష్ట్ర వ్యాప్తంగా రాజీలేని పోరాటం చేస్తున్నాం.

- వానపల్లి లక్ష్మి, సర్పంచ్, గంభీరం, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు

వైభవం... అనంతుని రథోత్సవం



3లో

పద్మనాభంలోని అనంత పద్మనాభుని రథోత్సవం ఆదివారం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉత్సవానికి ముందు నిత్య హోమం, రథాంగ హోమం, మహాశాంతి హోమం, గ్రామ బలిహరణ , వైదిక సదస్సు జరిగాయి. సాయంత్రం రథ చక్రాలకు పూజలు చేసిన అనంతరం వేలాదిగా తరలి వచ్చిన భక్తుల గోవింద నామస్మరణ మధ్య రథాన్ని రాజ వీధి మీదుగా ఊరేగించారు. తిరువీధిలో దారి పొడవునా భక్తుల నీరాజనాల నడుమ అనంతుడు ప్రత్యేక పూజలు అందుకున్నారు.

నివాస గృహాల్లో గంజాయి నిల్వలు!

- నగరంలో ఇళ్లను అద్దెకు తీసుకుంటున్న స్మగ్లర్లు
- ఏజెన్సీ నుంచి సరకు తీసుకొచ్చి నిల్వ
- అక్కడి నుంచి పలుమార్గాల్లో ఇతర రాష్ట్రాలకు రవాణా
- జనావాసాల మధ్య దర్జాగా అక్రమాలు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

'ఈనెల 21న గోపాలపట్నంలోని ఒక ఇంట్లో గంజాయి నిల్వ చేసినట్టు సమాచారం అందడంతో పోలీసులు, స్పెషల్‌ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు సంయుక్తంగా దాడి చేసి దాదాపు 250 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

'రెండు నెలల కిందట అల్లిపురంలోని ఓ ఇంటిపై పోలీసులు దాడిచేసి 214 కిలోలు గంజాయి స్వాధీనం చేసుకున్నారు.'

గంజాయి స్మగ్లర్లు సరికొత్త వ్యూహం అమలుచేస్తున్నారు. పోలీసులకు అనుమానం రాకుండా నగరంలో జనవాసాలమధ్య ఇళ్లను అద్దెకు తీసుకుంటున్నారు. కొద్దిరోజులు నమ్మకంగా ఉంటూ తర్వాత తమ పథకాన్ని అమలుచేస్తున్నారు. ఏజెన్సీ నుంచి గంజాయిని గుట్టుగా నగరానికి తరలించి, నేరుగా తాము నిర్దేశించుకున్న గమ్యస్థానానికి చేరవేయకుండా నగరంలో అద్దెకు ... మిగతా 6వ పేజీలో



కొత్తపాలెం భగత్‌సింగ్‌నగర్‌లోని ఓ ఇంట్లో ఎక్సైజ్ అధికారులు గుర్తించిన గంజాయి(ఫైల్ ఫొటో)

ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు,

9985411639

ఆంధ్రజ్యోతి దినపత్రిక చందాదారులుగా చేరాలన్నా, పత్రిక సరఫరాలో ఎలాంటి సమస్యలు ఉన్నా ఈ నెంబరుకు సంప్రదించగలరు.

9985411029

CUB

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్

క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ

పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంభకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in

ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి)

[illegible]

అధీకృత అధికారి

ఘనంగా మట్టల ఆదివారం


ఊరేగింపుగా వస్తున్న క్రైస్తవ సోదరులు

జ్ఞానాపురం, మార్చి 25: జ్ఞానాపురం పునీతపేతేరు దేవాలయం వద్ద ఘనంగా మట్టల ఆది వారంకార్యక్రమాన్ని నిర్వహించారు. యెరుషలేము పట్టణంలో ప్రభువు వచ్చే సమయంలో నాడు విశ్వాసు లు ఖర్జురపు మట్టలను పట్టుకొని ఆనందంతో ఆహ్వానించేవారు. అదే కొనసాగింపుగా గుడ్ ఫ్రైడే ముందు ఆదివారం ప్రపంచ వ్యాప్తంగా ఈ మట్టల ఆదివారం నిర్వహిస్తుంటారు. జ్ఞానాపురంలో జరిగిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విశ్వాసులు, ఫాదర్లు జాన్‌ప్రకాశ్, వెళాంగణి రావు, ప్రభాకర్ పాల్గొన్నారు.

45 మద్యం బాటిళ్లు స్వాధీనం

పద్మనాభం, మార్చి 24 : మండలంలోని రెండు గ్రామాల్లో అక్రమంగా మద్యం అమ్మకాలు చేస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్టు పద్మనాభం పోలీసులు చెప్పారు. గంధవరం గ్రామంలో మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారం మేరకు సీఐ శ్రీధర్ ఆధ్వర్యంలో ఎస్సై సురేష్ సిబ్బందితో కలిసి దాడి చేసి కొట్యాడ అప్పారావు వద్ద 30 బాటిళ్ల స్వాధీనం చేసుకున్నారు. అలాగే పొట్నూరు గ్రామంలో కంచర్ల పెంటమ్మ వద్ద 15 బాటిళ్ల పట్టుకున్నారు. బాటిళ్ల స్వాధీనం చేసుకొని ఏపీ ఎక్సైజ్ చట్టం ప్రకారం ఇద్దరిపై కేసు నమోదు చేసి, సెక్షన్ 41 నోటీసు జారీ చేసినట్టు ఎస్సై సురేష్ చెప్పారు.

ఘనంగా సైన్స్ ఒడిస్సి

అక్కయ్యపాలెం, మార్చి 24: సాలిగ్రామపురం నాలుగు లేన్ల రహదారికి ఆనుకుని ఉన్న భారతీయ విద్యా భావన పబ్లిక్ స్కూల్‌లో ఆదివారం సైన్స్ ఒడిస్సి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డీఈవో ఎల్. చంద్రకళ, సెంటర్ ఆఫ్ పాలసీ స్టడీస్ డైరెక్టర్ ఎ.ప్రసన్నకుమార్ హాజరై మాట్లాడారు. ఒలింపిక్ అసోసియేషన్ చైర్మన్ టీఎస్సార్ ప్రసాద్, జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వర్మ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫైర్ సర్వీసెస్ విశాఖ డైరెక్టర్ సునీల్ మహంతి, కేవీ గుప్తా,ప్రిన్సిపాల్ కుమారి,ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

వాలీబాల్ విజేతలు రైల్వే, కిట్ వర్సిటీ



వాలీబాల్ విజేతలుగా నిలిచిన తూర్పుకోస్తా రైల్వే జట్టు

విశాఖపట్నం (స్పోర్ట్సు), మార్చి 24: తూర్పుకోస్తారైల్వే స్పోర్ట్సు అసోసియేషన్ వాల్తేరు డివిజన్ నిర్వహించిన నాల్గవ డీఆర్ఎం కప్ ఆలిండియా వాలీబాల్ టోర్నీ పురుషుల విభాగంలో ఆతిథ్య తూర్పుకోస్తారైల్వే, మహిళల విభాగంలో కిట్ యూనివర్సిటీ భువనేశ్వర్ చాంపియన్స్‌గా నిలించింది. పురుషుల విభాగంలో ప్రకాశం, కృష్ణా జిల్లాలు ద్వితీయ తృతీయ స్థానాలను సాధించగా...మహిళల కేటగిరిలో పీకేఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ చెన్నై, ఎన్‌బీపీ ట్రస్టు బెజవాడ ద్వితీయ, తృతీయ స్థానాలను దక్కించుకున్నాయి. పురుషుల విభాగంలో బెస్ట్ అటాకర్‌గా కల్యాణ్ (ప్రకాశం), బ్లాకర్‌గా సిద్ధార్థ్ (కృష్ణా), సెట్టర్‌గా ప్రశాంత్ (రైల్వే)....మహిళల కేటగిరిలో సింధూర, విద్యశ్రీ, అశ్వతిలు బెస్ట్ అటాకర్, లిబ్రో, సెట్టర్‌గా నిలిచారు. టోర్నీ ముగింపు కార్యక్రమానికి డీఆర్ఎం సౌరభ్‌ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేశారు. ఏడీఆర్ఎం సుధీర్‌కుమార్ గుప్తా, స్పోర్ట్సు ఆఫీసర్ ప్రవీణ్ భాటి, ప్ర .దాన కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్, రైల్వే వాలీబాల్ కార్యదర్శి సతీష్ పాల్గొన్నారు.

ప్రేక్షకులు మెచ్చిన చిత్రం



వైజాగ్	-	జగదాంబ
వైజాగ్	-	చిత్రాలయ
గాజువాక	-	మోహిని
గోపాల పట్నం	-	మౌర్య
అనకాపల్లి	-	వెంకటేశ్వర
విజయనగరం	-	ఎస్‌సిఎస్ ఐనాక్స్
శ్రీకాకుళం	-	మారుతి
కోటబొమ్మాళి	-	శ్రీ శివకృష్ణ
నరశన్నపేట	-	వెంకటేశ్వర
పలాస	-	అన్నపూర్ణ
పైడి భీమవరం	-	వెంకటరమణ

CONTACT 9290495533

ఏప్రిల్ 6న బ్రహ్మాండమైన విడుదల
సందీప్ కిషన్, లావణ్యత్రిపాఠి, జాకీష్రాఫ్
నటించిన సైంటిఫిక్ ఫిక్షన్ చిత్రం మీ అభిమాన థియేటర్లలో



CONTACT 9652052424

రోడ్డుపై వ్యర్థాలు.. రాకపోకలకు అవస్థలు

- ▸▸ శాంతిపురంలో
- పద్మశ్రీ హాస్పిటల్ రోడ్డులో దుస్థితి


శాంతిపురంలో రోడ్డుపైనే వేసిన డెబ్రిస్


భవన నిర్మాణ సామగ్రి ఇలా..

అక్కయ్యపాలెం, మార్చి 24 : గ్రేటర్ 26వ వార్డు శాంతిపురంలోని నాలుగు లేన్ల రహదారికి ఆనుకుని ఉన్న పద్మశ్రీ హాస్పిటల్ వెళ్లే రోడ్డుపైనే డెబ్రిస్, భవన నిర్మాణ సామగ్రి వేస్తుండడంతో వాహనచోదకులు, పాదచారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ ప్రాంతంలో ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన ఇటుకలు, సిమెంట్ వ్యర్థాలను రోడ్డుపై డంప్‌చేస్తుండడం తీవ్ర అవస్థలు పడుతున్నట్టు స్థానికులు చెబుతున్నారు. అసలే ఇరుకురోడ్డు దానికితోడు ఇటువంటి వ్యర్థాలను కొంతమంది వేసి రోజుల కొద్దీ తొలగించకుండా వదిలేస్తున్నారని తెలిపారు జీవీఎంసీ సిబ్బంది, సచివాలయం ఉద్యోగులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ డెబ్రిస్ తొలగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.


మత్స్య పరిశ్రమ ఉత్పత్తుల ఎగుమతులకు ఇబ్బందిలేకుండా చూడాలి

- ▸▸ విశాఖ మెకానైజ్డ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జానకీరామ్


మాట్లాడుతున్న జానకీరామ్

మహారాణిపేట, మార్చి 24: డ్రగ్స్ పట్టుబడిన నేపథ్యంలో స్థానిక హార్బర్‌లో మత్స్య పరిశ్రమకు చెందిన ఎగుమతులకు విఘాతం నెలకొంటోందని, ఈ స్థితిలో డ్రగ్స్ దిగుమతి అయిన విశాఖ కంటెయినర్ టెర్మినల్‌ను సీబీఐ తన విచారణ పరిధిలోకి తీసుకుని దర్యాప్తు చేపట్టి ఇబ్బందులులేకుండా చూడాలని విశాఖ మెకానైజ్డ్ బోట్ ఆపరేటర్సు అసోసియేషన్ అధ్యక్షుడు వాసుపల్లి జానకీ రామ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఫిషింగ్ హార్బర్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం మత్స్య పరిశ్రమ ద్వారా ఇతర దేశాలకు ఎగుమతి చేసే ఆక్వా ఉత్పత్తులపై నిషేధం విధించే ప్రమాదం నెలకొందని, ఇప్పటికే విదేశాలలో ఏపీ ఎగుమతులపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. డ్రగ్స్ దిగుమతి చేసుకున్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న సంధ్యా ఆక్వా సంస్థతో సహా దాని అనుబంధ కంపెనీల లైసెన్సులు రద్దు చేయాలని ఉన్నతస్థాయిలో ఫిర్యాదు చేస్తామన్నారు. స్థానిక హార్బర్‌లో ప్రైవేట్ ఆధ్వర్యంలో కంటెయినర్ పోర్టు ఇష్టారాజ్యంగా నడుస్తోందని రోపించారు. మత్స్యకారుల భూములతో నిర్మించిన కంటెయినర్ టెర్మినల్ అక్రమ వ్యాపారాలకు అడ్డాగా మారినట్టు ప్రస్తుత పరిణామాల ద్వారా అర్థమవుతోందన్నారు. తక్షణమే వీసీటీపీఎల్‌ను విశాఖ పోర్టు ట్రస్టు స్వాధీనం చేసుకోవాలని చేశారు. కస్టమ్ శాఖ వైఫల్యంతో విశాఖకు డ్రగ్స్ వంటి ప్రమాదకరమైన పదార్థాలు దిగుమతి అవుతున్నట్టు ఆయన ఆరోపించారు.

నేడు పైడితల్లమ్మ తొలేళ్ల ఉత్సవం


అమ్మవారు

కంచరపాలెం, మార్చి 24: ఆర్పీపేటలో నిర్వహించనున్న గ్రామ దేవత పైడితల్లమ్మ ప్రధాన పండగకు ఏర్పాట్లు పూర్తయాయ్యాయి. సోమవారం అమ్మవారి తొలేళ్ల ఉత్సవం జరగనున్నది. మంగళవారం ప్రధాన పండగ. ఈ అమ్మవారి ఉత్సవాలు సందర్భంగా స్థానిక రైల్వే గేటు వద్దనున్న అమ్మవారి పుట్ట బంగారం గుడి, ప్రధాన ఆలయాలను విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా అలంకరించారు. తొలేళ్ల ఉత్సవం సందర్భంగా సాంప్రదాయ ప్రకారం గ్రామస్తులు, భక్తులు అమ్మవారి ప్రతిమలను నగరంలో పాతజైలు రోడ్డు సమీపంలోని బంగారమ్మ గుడి వద్ద నుంచి ఊరేగింపుగా రానున్నారు. ఉత్సవాల సందర్భంగా వివిధ సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

విష్ణుకుమార్‌రాజు ఎన్నికల ప్రచారం


ప్రచారం చేస్తున్న విష్ణుకుమార్‌రాజు

అక్కయ్యపాలెం, మార్చి 24: గ్రేటర్ 43వ వార్డు టీడీపీ అధ్యక్షుడు బొడ్డేటి మోహన్‌రావు శ్రీదేవి ఆధ్వర్యంలో ఆదివారం బీజేపీ మాజీ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగ్గారావు బ్రిడ్జి ఏరియా, యలమంచిలి వారి వీధి తదితర ప్రాంతాల్లో పర్యటించి కమలం గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. టీడీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్‌నూ గెలిపించాలని కోరారు.

'గీతం, ఎన్టీఆర్ ట్రస్ట్‌ల వైద్య సేవలు భేష్'

మద్రిపాలెం: గీతంయూనివర్సిటీ, ఎన్టీఆర్ సేవా ట్రస్ట్‌లు సామాజిక సేవల్లో ముందున్నట్టు ఉత్తర నియోజకవర్గ మా జీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు అన్నారు. మద్రిపాలెం మహారాణివీధిలో గీతంవర్సిటీ సహ కారంతో టీడీపీ వార్డు అధ్యక్షుడు కార్తీక్‌కుట్టా ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరంలో ఆయన మాట్లాడారు. టీడీపీ విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీని వాసరావు, నేతలు సనపల వరప్రసాద్, కొలుసు సత్యారావు, పీలా రమణ, జె.జగదీష్‌కుమార్, పప్పు అప్పలరాజు, తీస్టార్ వాకర్స్ క్లబ్ సభ్యులున్నారు.

రచనలు ఆలోచింపచేసేలా ఉండాలి



అనువాద పుస్తకాలను ఆవిష్కరిస్తున్న ప్రముఖ సాహితీవేత్తలు

సీతంపేట, మార్చి 24: పాఠకులను ఆలోచింపజేసే విధంగా రచనలు ఉండాలని నాగార్జున యూనివర్సిటీ మాజీ వైస్ చాన్స్‌లర్ ఆచార్య బాల మోహన్‌దాస్ అన్నారు. ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో విశాఖ రచయితల సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ హిందీ అకాడమీ ఉత్తమ హిందీ అనువాద పురస్కార గ్రహీత పారనంది నిర్మల అనువదించిన 12 పుస్తకాలను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన బాలమోహన్ దాస్ మాట్లాడుతూ రచనల్లో సామాజిక ప్రయోజనం ఉండాలన్నారు. రచయితలు ఆచార్య కొలకలూరి ఇనాక్, కె.మధుజ్యోతి, ఛాయాదేవి, విజయచంద్ర కూనపురాజా సారధ్యంలో సాహిత్య సమ్మేళనం నిర్వహించారు. ప్రజల జీవితాల్లోనుంచి వచ్చిన సాహిత్యం పది కాలాలపాటు నిలుస్తుందన్నారు. ఔత్సాహిక రచయితలు సాధన చేయాలని కోరారు. విరసం ప్రతినిధి అడపా రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు, రచయితలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

- ▸▸ జనసేన నేత వంశీ కృష్ణయాదవ్


ఫిషింగ్ హార్బర్‌లో ప్రచారం చేస్తున్న వంశీకృష్ణ

మహారాణిపేట, మార్చి 24: దక్షిణ నియోజక వర్గంలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తానని జనసేన నేత వంశీ కృష్ణశ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఫిషింగ్ హార్బర్‌లో పర్యటించి ప్రచారం చేశారు. మత్స్య కారుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్ర మంలో శివ ప్రసాద్ రెడ్డి రమేష్, సూర్య, తాతాజీ, అరుణ, బంగారు శివ చిన్నారావు తదితరులు పాల్గొన్నారు

జగదాంబ కూడలి: ఉమ్మడి అభ్యర్థిగా పోటీచేస్తున్న తనకు ప్రజల ఆశీస్సులు సంపూర్ణంగా అందించాలని జనసేన అభ్యర్థి వంశీ కృష్ణ యాదవ్ కోరారు. ఆదివారం ఎన్నికల కార్యాలయం ఏర్పాటు పరిశీలన నిమిత్తం జగదాంబ జంక్షన్‌కు విచ్చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. బుధవారం నుంచి ఎన్నికల కార్యాలయం ప్రారంభిస్తామన్నారు. అన్ని వర్గాల ప్రజానీకం తన అభ్యర్థిత్వంపై సానుకూలంగా ఉన్నారన్నారు. వైసీపీ పాలనపై యువత, మహిళలు, ఎస్సీ, బీసీ, మత్స్యకారులతో పాటు వ్యాపార వర్గాలు పూర్తి అసంతృప్తితో ఉన్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే పనితీరుపై వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. వైసీపీ పాలనంతా అవినీతి మయంగా సాగుతోందన్నారు.

జ్ఞాన నేత్రంతోనే నిరాకార ఈశ్వరుని దర్శనం

- ▸▸ సద్గురు మాతా సుదీక్ష ఐ మహారాజ్



ప్రార్థన చేస్తున్న సంయోజకులు

సీతమ్మధార, మార్చి 24: కేవలం సద్గురువు ప్రసాదించే జ్ఞాన నేత్రం ద్వారానే ఈ నిరాకారుడైన ఈశ్వరుడిని దర్శించగలమని సద్గురు మాతా సుదీక్ష ఐ మహారాజ్ అన్నారు. గురుద్వార కూడలిలోని కావేరి కళ్యాణ మండపంలో సంత్ నిరంకారి మండల్, నిరంకారి మినీ సంత్ సమాగం ఆధ్వర్యంలో మాతాజీ అనుగ్రహ భాషణ చేశారు. ఈ సమాగంనకు ముఖ్య అతిథిగా హైదరాబాద్ నుంచి బెహన్ మోహిని అహూజా విచ్చేసి ఆశీర్వచనలు అందచేశారు. ఈ కార్యక్రమంలో సంచాలక్ రాకేశ్ పాల్, రాజీవీర్, సంయోజకులు ప్రేమ్ మీర్ పూరీ, సహ సంయోజకులు పి.వెంకటరావు, ఎ.వెంకటరావు పాల్గొన్నారు.

క్షయ నిర్మూలనకు సమష్టి కృషి: కలెక్టర్


అవగాహన ర్యాలీ ప్రారంభిస్తున్న కలెక్టర్ మల్లికార్జున

మహారాణిపేట, మార్చి 24: జిల్లాలో క్షయ మహమ్మారిని శాశ్వతంగా నిర్మూలించేందుకు జిల్లా యం త్రాంగం, వైద్యులు, పారిశ్రామిక వేత్తలు కలసికట్టుగా కృషి చేస్తున్నట్టు కలెక్టర్ ఏ మల్లికార్జున తెలిపారు. ఆదివారం ప్రపంచ క్షయ దినం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ, క్షయ నిర్మూలనా సంస్థ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. ర్యాలీ జడ్పీ వరకు సాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రమం తప్పకుండా మందులు వాడి పౌష్టికాహారంతీసుకోవడం ద్వారా క్షయ వ్యాధిని నిర్మూలించవచ్చని అన్నారు. అనంతరంజడ్పీ సమావేశమందిరంలో క్షయ నిర్మూలనకు కృషి చేసిన వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో పి. జగదీశ్వరరావు, క్షయ నియంత్రణ అధికారి సీహెచ్ పూర్ణేంద్రబాబు,అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ANDHRA JYOTHI AJC CLASSIFIEDS

BUSINESS OFFER

★ A Leading and fast growing (IOT-based) HOME AUTOMATION SMART SWITCHES MANUFACTURING COMPANY appointing "DISTRIBUTORS" all across AP&TS. Low investment and good profit returns. www.dveautomation.in +91 8978690369, +91 9959812906, +91 7993775414 AJH-96947

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

For Advertisement Contact : 9963231176, 9966165093

మరో రెండు సీట్లకు జనసేన అభ్యర్థులు ఖరారు

... 5వ పేజీ తరువాయి

నుంచి సుందరపు విజయకుమార్‌లకు చోటు దక్కింది. విశాఖ దక్షిణం సీటును పెండింగ్‌లో పెట్టారు.

తొలుత టీడీపీ, జనసేన పొత్తులో భాగంగా ఉమ్మడి జిల్లాలో నాలుగు అసెంబ్లీ సీట్లు ఇవ్వాలని జనసేన పార్టీ టీడీపీని కోరింది. పెందుర్తి, భీమిలి, గాజువాక, ఎలమంచిలి స్థానాలను అడిగినట్టు అప్పట్లో ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో గత నెల 24వ తేదీన టీడీపీ, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్ తమ పార్టీల తరపున పోటీ చేసే అభ్యర్థుల మొదటి జాబితాలను విడుదల చేశారు. అనూహ్యం గా అనకాపల్లి నుంచి జనసేన అభ్యర్థిగా కొణతాల రామకృష్ణ పేరును ప్రకటించారు. కొద్ది రోజుల తరువాత కూటమిలో బీజేపీ చేరడంతో సమీకరణాలు మారిపోయాయి. పెందుర్తి, ఎలమంచిలితోపాటు విశాఖ దక్షిణ నియోజకవర్గాలను జన సేనకు కేటాయించినట్టు వార్తలు వచ్చాయి. అధికారికంగా ప్రకటించనప్పటికీ పార్టీ అధినేత పవన్ కల్యాణ్.. పెందుర్తికి పంచకర్ల రమేశ్‌బాబు, ఎలమంచిలికి సుందరపు విజయకుమార్ పేర్లను ఖరారు చేసి, ఎన్నికల ప్రచారం చేసుకోవాలని చెప్పినట్టు తెలిసింది. విశాఖ దక్షిణ నియోజకవర్గం టికెట్‌పై వంశీకృష్ణ శ్రీనివాస్‌కు కూడా హామీ లభించింది. అయితే ఆదివారం ప్రకటించిన మలివిడత జాబితాలో దక్షిణ నియోజకవర్గం ప్రస్తావనలేకపోవడంతో వంశీకృష్ణతో పాటు జనసేన వర్గాల్లో చర్చ జరుగుతోంది.

పంచకర్ల రమేశ్ బాబు

నగరంలో వ్యాపారం చేసుకునే పంచకర్ల రమేశ్‌బాబు ప్రజారాజ్యం ఏర్పాటుతో రాజకీయాల్లో ప్రవేశించి 2009లో పెందుర్తి నుంచి అసెంబ్లీకి పోటీచేసి విజయం సాధించారు. 2014లో టీడీపీలో చేరి ఎలమంచిలి నుంచి విజయం సాధించారు. గత ఎన్నికల్లో ఇక్కడి నుంచే టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. తరువాత వైసీపీలో చేరి పార్టీ నగర అధ్యక్షుడిగా పనిచేశారు. అక్కడ ఇమడలేక జనసేనలో చేరారు. కూటమి మధ్య సీట్ల పంపకంలో భాగంగా పెందుర్తి నుంచి పంచకర్లకు అవకాశం లభించింది.

సుందరపు విజయకుమార్

ఎలమంచిలి నియోజకవర్గానికి చెందిన సుందరపు విజయకుమార్ తెలుగుదేశం పార్టీతో రాజకీయ జీవితం ప్రారంభించారు. 2014లో ఎలమంచిలి నుంచి పోటీచేసే అవకాశం చివర్లో చేజారింది. తరువాత కొన్నాళ్లకు జనసేనలో చేరి 2019లో ఎలమంచిలి నుంచి పోటీచేసి ఓడిపోయారు. అప్పటి నుంచి పవన్‌కల్యాణ్‌కు సన్నిహితంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు అదే స్థానం నుంచి టికెట్ ఖరారైంది.

ఎంపీ స్థానాలకు కూటమి అభ్యర్థులు వీరే

అనకాపల్లి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి లోక్‌సభ స్థానం నుంచి కూటమి అభ్యర్థిగా ఎవరు పోటీ చేస్తారన్న ఉత్కంఠకు తెరపడింది. పొత్తులో భాగంగా భారతీయ జనతా పార్టీకి కేటాయించిన ఈ నియోజకవర్గం నుంచి రాజ్యసభ సభ్యుడు, సీనియర్ నేత సీఎం రమేశ్ పోటీ చేయనున్నారు. ఈ మేరకు బీజేపీ కేంద్ర నాయకత్వం ఆదివారం అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా సీఎం రమేశ్ పేరును ప్రకటించింది.

టీడీపీతో సీఎం రమేశ్ రాజకీయ ప్రస్థానం

కడప జిల్లా పోట్లదుర్తి గ్రామంలో మునిస్వామినాయుడు, రత్నమ్మ దంపతులకు 1965 జూన్ 12న సీఎం రమేశ్ జన్మించారు. ఆయనకు భార్య సీఆర్ శ్రీదేవి, కుమారుడు రిత్విక్, కుమార్తె రిత్విన్ ఉన్నారు. రిత్విక్ ప్రాజెక్టు పేరుతో వ్యాపార రంగంలో ఉన్న సీఎం రమేశ్.. 1997లో టీడీపీలో చేరారు. చిత్తూరు జిల్లా ప్రచార కార్యదర్శిగా, జిల్లా ఎన్నికల ఇన్‌చార్జిగా పనిచేశారు. తరువాత టీడీపీ కేంద్ర కమిటీ సభ్యుడిగా, 2009లో టీడీపీ ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. టీడీపీ తరపున 2012లో రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 2018లో రెండోసారి టీడీపీ తరపున రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. గత సాధారణ ఎన్నికల తరువాత బీజేపీలో చేరారు. అప్పటి నుంచి బీజేపీలోనే కొనసాగుతున్నారు. పొత్తులో భాగంగా అనకాపల్లి ఎంపీ స్థానం బీజేపీకే కేటాయించడంతో సీఎం రమేశ్‌కు అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కాగా ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడం రమేశ్‌కు ఇదే తొలిసారి.

అరకులోయ ఎంపీ అభ్యర్థిగా కొత్తపల్లి గీత

అరకులోయ ఎంపీ అభ్యర్థిగా కొత్తపల్లి గీత పేరును బీజేపీ ప్రకటించింది. ఈమె 2014 నుంచి 2019 నుంచి అరకులోయ ఎంపీగా పనిచేశారు. తూర్పుగోదావరి జిల్లా తిమ్మాపురం గ్రామానికి చెందిన గీత గ్రూప్- 1 అధికారిగా పనిచేశారు. రాజకీయాల పట్ల ఆసక్తి ఉండడంతో ఉద్యోగాన్ని వదిలేసి 2013లో వైసీపీలో చేరారు. 2014లో అరకులోయ ఎంపీ గా విజయం సాధించారు. 2018లో జనజాగృతి పేరిట రాజకీయ పార్టీని ఏర్పాటు చేసి 2019లో దానిని బీజేపీలో విలీనం చేశారు. 2023 ఆగస్టులో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా నియమితులయ్యారు. తాజాగా తిరిగి అరకులోయ ఎంపీ స్థానం నుంచి పోటీ చేసేందుకు బీజేపీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

'టైగర్ ట్రయంఫ్' సన్నాహక సదస్సు



కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న భారత్, యూఎస్ నేవీల సిబ్బంది

విశాఖపట్నం, మార్చి 24 : విశాఖ సాగర తీరంలో జరగనున్న టైగర్ ట్రైయంఫ్ - 24 విన్యాసాలకు సంబంధించిన ఆదివారం సన్నాహక సదస్సు జరిగింది. తూర్పు నావికాదళం మారిటైమ్ వార్‌ఫేర్ సెంటర్‌లో జరిగిన ఈ సదస్సులో భారత్, యూఎస్ నేవీలకు చెందిన అధికారులు, సిబ్బంది ఇందులో పాల్గొన్నారు. విన్యాసాలు ఎలా నిర్వహించాలన్న అంశాలపై ఇరు దేశాల నేవీ అధికారులు చర్చించారు.

దాతల కోసం ఎదురుచూపులు

... 5వ పేజీ తరువాయి

సమ్మతి మేరకు చేయడం. 2015 నుంచి 2019 వరకు కెడావర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌లో భాగంగా 457 మందికి కిడ్నీ మార్పిడి, 192 మందికి లివర్, 73 మందికి హార్ట్, 92 మందికి లంగ్స్, ఒకరికి పాంక్రియాస్ మార్పిడి శస్త్రచికిత్సలను చేశా రు. లైవ్ ట్రాన్స్‌ప్లాంటేషన్ అంటే బతికి ఉండగానే కొన్ని అవ యవాలను దానం చేసే అవకాశముంది. కుటుంబ సభ్యులకు, దగ్గరి బంధువులకు కొన్ని అవయవాలు దానం చేయవచ్చు. దీన్ని లైవ్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ అంటారు. ఇందుకోసం లివర్‌లో నాలుగో వంతు, కిడ్నీలో ఒకటి, బోన్ మ్యారో వంటివి ఇవ్వవచ్చు. గడిచిన తొమ్మిదేళ్లలో లైవ్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటే షన్స్ అధికంగా జరిగాయి. వీటిలో కిడ్నీ 2,498 మందికి, లివర్ 30 మందికి మార్పిడి చేశారు.

అవగాహనతోనే ముందుకు

గతంతో పోలిస్తే కెడావర్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్స్ పెరి గాయి. ప్రమాదాల్లో బ్రెయిన్‌డెడ్‌గా నిర్ధారణ అయిన వారి అవయవాలు అందించేందుకు ఎక్కువ మంది ముందుకు వస్తుండడంతో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల జీవితాల్లో వెలుగులు ప్రసరిస్తున్నాయి.అవయవ దానిపై స్వచ్ఛంద సంస్థలు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాయి.

ఐపీఎల్ టికెట్లకు ఫుల్ డిమాండ్

... 5వ పేజీ తరువాయి

క్రీడాభిమానుల చూపులన్నీ ఈనెల 31న ఢిల్లీ క్యాపిటల్స్, చెన్నై సూపర్‌కింగ్స్ మధ్య జరిగే మ్యాచ్‌పైనే ఉన్నాయి. ధోనీ కొట్టే హెలికాప్టర్ షాట్‌లను మరోసారి ప్రత్యక్షంగా వీక్షించేందుకు అభిమానులు ఉవ్విళ్లూరుతున్నారు. ఫిబ్రవరి 24, 2019న ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 మ్యాచ్‌లో ఆడిన ధోనీ...ఆ తర్వాత విశాఖలో జరిగే అంతర్జాతీయ వన్డే, టీ20 మ్యాచ్‌లలో ఆడలేదు. దీంతో ధోనీని చూసేందుకు అవకాశం దక్కలేదు. ఆ తర్వాత అనూహ్యంగా అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ కావడంతో ధోనీ ఆటను ఇక చూడలేమని నిర్ధారించుకున్న అభిమానులకు, ఇక్కడ జరగనున్న ఐపీఎల్ మ్యాచ్ ద్వారా అవకాశం లభించింది. దీంతో ఈనెల 31న ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగే మ్యాచ్ టికెట్ల కోసం ఎదురుచూస్తున్నారు. దీంతో చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్ టికెట్ల ధరలు షాక్ ఇస్తున్నాయి. ప్రారంభ టికెట్ ధర రూ.1,000, ఆ తర్వాత టికెట్ ధర రూ.1500 కావడంతో కొంతమేర నిరుత్సాహానికి గురవుతున్నారు.

నివాస గృహాల్లో గంజాయి నిల్వలు!

... 5వ పేజీ తరువాయి

తీసుకున్న ఇంటికి తీసుకెళుతున్నారు. అక్కడ భద్రపరిచిన తర్వాత, అవకాశం చూసుకుని ఇతర ప్రాంతాలు, రాష్ట్రాలకు బస్సులు, రైళ్లు, కొరియర్ ద్వారా తరలించేస్తున్నారు. గతంలో ఏజెన్సీలో సేకరించిన గంజాయిని స్మగ్లర్లు వాహనాల ద్వారా మైదానప్రాంతానికి తీసుకొచ్చి అక్కడి నుంచి నేరుగా గమ్యస్థానానికి చేర్చేవారు. మరికొందరు గంజాయి రవాణా చేస్తున్నట్టు పోలీసులు గుర్తించకుండా ఉండేందుకు వీలుగా వాహనాల్లో ప్రత్యేక మార్పులు చేసి, అందులో తరలించేవారు. ఇలాంటి జిమ్మిక్కులను పోలీసులు పసిగడుతుండడంతో గంజాయి స్మగ్లర్లకు చెక్ పడింది. దీంతో ఏజెన్సీ నుంచి విద్యార్థుల ద్వారా, ఇతర సరకుల మధ్యలో కొద్ది పరిమాణంలో గంజాయిని పెట్టి నగరానికి తరలించే పథకాలను అమలు చేశారు. ఇలా నగరానికి స్వల్పపరిమాణంలో చేరుతున్న గంజాయిని తాము అద్దెకు తీసుకున్న ఇళ్లలో భద్రపరుస్తున్నారు. అక్కడ ప్రత్యేక ప్యాకెట్ల రూపంలో మార్చి, అవకాశం చూసుకుని కొరియర్, ట్రావెల్స్ రైళ్లలో రహస్యంగా తమిళనాడు, కేరళ, గోవా, ముంబయి వంటి ప్రాంతాలకు తరలించేస్తున్నారు. దీనిపై పోలీసులకు సమాచారం అందడంతో జనావాసాల మధ్య ఇళ్లలో గంజాయినిల్వలపై ప్రత్యేక నిఘా పెట్టారు. గంజాయి స్మగ్లర్లకు ఇల్లు అద్దెకిస్తే ఇంటిని సీజ్ చేయడంతో పాటు యజమానిని కూడా ఎన్‌డీపీఎస్ కేసులో అరెస్టు చేస్తామని జాయింట్ సీపీ ఫకీరప్ప ఆదివారం హెచ్చరించారు.

పంచాయతీలు నిర్వీర్యం!

... 5వ పేజీ తరువాయి

అధికారులు, మంత్రుల పర్యటనల సందర్భంలో వీరినుంచే సమాచారం సేకరిస్తున్నారు. మొత్తంగా ప్రజలు నేరుగా ఎన్నుకున్న సర్పంచ్‌లను పూర్తిగా నిర్వీర్యం చేసి, ఉత్సవ విగ్రహాలుగా మార్చేశారనే ఆరోపణలున్నాయి. రాజ్యాంగం ద్వారా సర్పంచ్‌లకు దఖలుపడిన అధికారాలను కూడా ప్రభుత్వం లాక్కుని మరీ వలంటీర్లకు అప్పగించేసిందని, దీంతో కనీస విలువ లేకుండా పోయిందని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విద్యుత్ బిల్లులకు నిధుల మళ్లింపు

వైసీపీ అధికారంలోకి వచ్చాక 2021 మార్చిలో పంచాయతీ ఎన్నికలు జరిగాయి. అదే ఏడాది ఏప్రిల్‌లో సర్పంచ్‌లు బాధ్య తలు తీసుకున్నారు. 14వ ఆర్థిక సంఘం నుంచి 2019-20 ఏడాది నిధులను 2021 జూన్ తరువాత కేంద్రం విడుదల చేయగా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ బకాయిలకు జమచేసింది. 15వ ఆర్థిక సంఘం (2020-21 నుంచి ఐదేళ్ల కాల పరిమితి) 2020-21కు రెండు విడతలుగా విడుదలైన నిధులనూ లాగేసుకుంది. దీంతో నిధులు, విధులపై సర్పంచ్‌లు ఆందోళనకు దిగడం, ఫిర్యాదులు చేయడంతో కేంద్రం జోక్యం చేసుకుని సర్పంచ్ పేరిట ప్రత్యేకంగా బ్యాంకు ఖాతా తెరిచి పీఎంఎఫ్ఎస్‌కు అనుసంధానం చేసింది. ఇందులో భాగంగా జిల్లాలోని 79 పంచాయతీలకు రూ.6,11, 94,184 నిధులను రెండు విడతలుగా విడుదల చేసింది. 2023-24 తొలి విడత రూ.3,68,99,498 విడుదలయ్యాయి. ఈ లెక్కన 2019-20, 2021-22 నిధులు సుమారు రూ.20 కోట్లు వైసీపీ సర్కారు విద్యుత్ బకాయిల పేరిట జమచేసుకుంది.

మూడేళ్లలో ఒక్క పనీ చేయలేకపోయా



మా పంచాయతీలో 1800 మంది జనాభా ఉన్నారు. సర్పంచ్‌గా ఒక్క పనీ చేయలేకపోయా. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాట నిల బెట్టుకోలేకపోయా. గ్రామం లో మురుగు కాల్వల నిర్మా ణాలకు రూ.18 లక్షలతో 2019లో ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఇంతవరకు ఒక్క అడు గు కూడా పడలేదు. సచివాలయం, వలంటీర్లు వచ్చిన తరువాత సర్పంచ్‌లు ఎందుకూ పనికిరాకుండా పోయారు. రాజ్యాంగం ద్వారా సంక్ర మించిన హక్కులను ప్రభుత్వం లాగేసుకో వడం అత్యంత దారుణం.

- కర్రి రమణ, సర్పంచ్, ఆర్వీపురం, పద్మనాభం మండలం



సిబ్బందికి సూచనలిస్తున్న సీఐ శ్రీనివాసరావు

అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలి: సీఐ శ్రీనివాసరావు

ఉక్కుటౌన్‌షిప్, మార్చి 24: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో విధుల నిర్వహణలో ప్రతిఒక్కరు చాలా అప్రమత్తంగా ఉండాలని స్టీల్‌ప్లాంట్ సీఐ వి.శ్రీనివాసరావు సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్‌లో ఆదివారం సిబ్బందితో ఆయన సమావేశమై పలు అంశాలపై చర్చించారు. విధి నిర్వహణలో ఎవరూ అలసత్వం వహించరాదని, ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే తక్షణమే అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

'కార్యకర్తలకు అండగా ఉంటాం'

పెదగంట్యాడ, మార్చి 24: పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు అండగా ఉంటామని మంత్రి, వైసీపీ గాజువాక నియోజకవర్గ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. 65వ వార్డు వైసీపీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు బొడ్డు నరసింహపాత్రుడు, ఉరుకూటి రామచంద్రరావు, నాయకులు గుడివాడ లతీశ్, రెడ్డి జగన్నాథం, ఆర్.వెంకటరావు, ఎం.అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి పైడిమాంబ జాతర



అగనంపూడి మార్చి 24: పెదమడక, ఉక్కు నిర్వాసితుల గ్రామాల ఆరాధ్య దేవత పైడిమాంబ జాతర సోమవారం నుంచి ప్రారంభమవుతుంది. రెండు రోజుల పాటు జరిగే జాతర కోసం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా నిర్వాసిత కాలనీల్లో విద్యుత్ దీపాలంకరణ, ప్రధాన కూడళ్ల వద్ద భారీ హోర్డింగ్‌లను ఏర్పాటు చేశారు. ఆలయం నుంచి ప్రధాన రహదారుల వరకు విద్యుత్ దీపాలతో సుందరంగా తీర్చిదిద్దారు. జాతర సందర్భంగా ఉత్సవ కమిటీ, యువజన సంఘాల ఆధ్వర్యంలో పోటాపోటీగా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. సోమవారం రాత్రి అమ్మవారి తొలేళ్ల ఉత్సవాన్ని, మంగళవారం అనుపోత్సవాన్ని నిర్వహిస్తామని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

క్షయ వ్యాధిపై అవగాహన

అక్కిరెడ్డిపాలెం, మార్చి 24: క్షయ వ్యాధి పట్ల అవగాహన పెంచుకోవడంతో పాటు దీనిని సకాలంలో గుర్తించి వైద్యం తీసుకుంటే క్షయను పూర్తిగా నిర్మూలించవచ్చని ప్రముఖ పల్మోనాలజిస్టు డాక్టర్ కేవీఎస్ ఫణీంద్రకుమార్ అన్నారు. ప్రపంచ క్షయ (టీబీ) వ్యాధి దినోత్సవం సందర్భంగా షీలానగర్ కిమ్స్ ఐకాన్ ఆస్పత్రిలో ఆదివారం క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారే దీని బారిన పడుతున్నారన్నారు. పలువురు వైద్యులు, స్థానికులు పాల్గొన్నారు.

వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్

అగనంపూడి, మార్చి 24: స్థానిక నడక మైదానంలో వాకర్స్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మైదానంలోని పిచ్చిమొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించడంతో పాటు వ్యర్థాలను ఏరివేశారు. అనంతరం క్లబ్ అధ్యక్షుడు ఎం.నరసింగరావు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు బలిరెడ్డి సత్యనారాయణ, రామారావు, కృష్ణారావు, పైడిరాజు, గంధం బాబూరావు, కాళిదాసు, మురళీధర్, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **ఓం భీం బుష్:** మెలోడి, సంగం, కామేశ్వరి, శారద, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), నరసింహ (గోపాలపట్నం), లిఖిత (శ్రీహరిపురం), శ్రీకన్య-2 (గాజువాక), దుర్గ (మధురవాడ), సీతారామయ్య (పరవాడ), అరుణ (పెదగంట్యాడ), తాతా (తగరపువలస)
- **భీమా:** రమాదేవి, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), శ్రీనరసింహ (గోపాలపట్నం), హెవెన్ (గాజువాక), రాములమ్మ (తగరపువలస)
- **లైన్ మ్యాన్:** లీలామహల్, మోహిని కాంప్లెక్స్ (గాజువాక)
- **యమధీర:** మౌర్య (గోపాలపట్నం)
- **గామి:** జగదాంబ, లక్ష్మీకాంత్ (గాజువాక)
- **ప్రేమలు:** శ్రీవెంకటేశ్వర, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), లక్ష్మి (గాజువాక), నటరాజ్ (పెందుర్తి), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సప్తగిరి (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 23, టమాటా 16, వంకాయలు (తెలుపు) 22, వంకాయలు (నలుపు) 22, బెండకాయలు 24, పచ్చిమిర్చి 46, కాకరకాయలు 28, బీరకాయలు 38, ఆనపకాయ 12, కాలీఫ్లవర్ 20, క్యాబేజీ 18, క్యారెట్ 30, దొండకాయలు 22, బంగాళదుంపలు 21, అరటికాయ (పెద్దది)7, అల్లం (పాతది) 144, మునక్కాడలు (కిలో) 38, బరబాటి 18, ముల్లంగి 16, నిమ్మకాయలు (కిలో) 90, గోరుచిక్కుడు 34, దోసకాయలు 20, వెల్లుల్లి (పెద్దవి) 144, కొబ్బరికాయ (పెద్దది) 22, బీన్స్ (పెన్సిల్) 50, ఆగాకర 52, పొటల్స్ 76, కీర దోస 24, క్యాప్సికమ్ 56, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 50, చిలగడదుంపలు 30, కంద 60, దేముడుచిక్కుడు 54, కొండఉసిరి 65, కరివేపాకు (కిలో) 50, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 55, బూడిద గుమ్మడికాయ 30, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 35.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	415
విజయనగరం	419
శ్రీకాకుళం	419

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	107
ఫారం ధర	--	127
విత్ స్కిన్	--	224
స్కిన్‌లెస్	--	234

మరికొన్ని సిటీ వార్తలు పేజీ 3లో..



పైప్‌లైన్‌లకు లీకేజీలు

గాజువాక, మార్చి 24: మహా విశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ) జోనల్ పరిధిలో తాగునీటిని కొన్ని ప్రాంతాల్లో రెండు రోజులకు ఒకసారి, మరికొన్ని ప్రాంతాల్లో రోజు తప్పించి రోజు ఇస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇలా అన్ని వార్డుల్లోనూ తాగునీరు సరఫరా అవుతున్నప్పటికీ ప్రజలకు మాత్రం కొళాయిల ద్వారా పూర్తి స్థాయిలో నీరందడం లేదు. అందుకు ప్రధాన కారణం పైప్‌లైన్లకు ఉన్న లీకేజీలే. ఎక్కడికక్కడ పైప్‌లైన్లకు లీకేజీలు ఏర్పడడంతో నీటి ప్రెజర్ తగ్గిపోవడమే కాకుండా అత్యధిక శాతం నీరు వృథాగా పారుతూ కాలువల్లో కలిసిపోతుందని ఆయా ప్రాంతాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి సరఫరా విభాగంలోని కింది స్థాయి సిబ్బంది పైప్‌లైన్లకు లీకేజీల గురించి ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. పైపు లైన్లకు మరమ్మతులు చేపట్టాలని అధికారులకు విన్నవిస్తున్నప్పటికీ ఫలితం శూన్యంగా ఉంటుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.



పైప్‌లైన్ లీకేజీ వల్ల గాజువాక సమతానగర్‌లో రోడ్డుపై వృథాగా పారుతున్న తాగునీరు

మరమ్మతులు గురించి పట్టించుకోని తాగునీటి సరఫరా విభాగం సిబ్బంది

కొళాయిలలో చాలీచాలని నీరు వస్తుందని గగ్గోలు పెడుతున్న ప్రజలు

పైప్‌లైన్లకు ఎక్కడికక్కడ లీకేజీలు ఉండడం వల్ల తమకు పూర్తి స్థాయిలో నీరందక తాగునీటి కోసం నానాపాట్లు పడుతున్నామని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. గతంలో పది బిందెల వరకు వచ్చే తాగునీరు ఇప్పుడు లీకేజీల మూలంగా మూడు, నాలుగు బిందెలు మాత్రమే నీరొస్తుందని గగ్గోలు పెడుతున్నారు. దీంతో సమీపంలో ఉన్న బోరింగ్‌ల నుంచి నీరు తెచ్చుకుందామన్నా చాలా బోర్లు పనిచేయడం లేదని, దీంతో తాము నీటి కోసం అష్టకష్టాలు పడుతున్నామని బావురుమంటున్నారు. రానున్న రోజుల్లో వేసవి తీవ్రత మరింత అధికంగా ఉంటుందని, అప్పుడు నీటి కష్టాలు ఇంకెంతగా ఉంటాయో తలచుకుంటే భయమేస్తుందని పలువురు మహిళలు చెబుతున్నారు. అందువల్ల జీవీఎంసీ ఉన్నతాధికారులు పైప్‌లైన్ల లీకేజీలపై దృష్టి సారించి త్వరితగతిన మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

వైసీపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి

'గాజువాక' ఉమ్మడి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు

అగనంపూడి, మార్చి 24: రాష్ట్రంలో అవినీతి, అరాచక పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి త్వరలో జరగనున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని గాజువాక నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఫార్మాసిటీ కాలనీలో జనసేన, టీడీపీ, బీజేపీ శ్రేణులతో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వైసీపీ పాలనలో రాష్ట్రం 20 ఏళ్ల వెనక్కి వెళ్లిందన్నారు. అవినీతి, దోపిడీలు, దౌర్జన్యం తప్ప అభివృద్ధికి చోటు లేకుండా పోయిందన్నారు. రాష్ట్ర శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని టీడీపీ, జనసేన, బీజేపీ ఒక్కటయ్యాయని పేర్కొన్నారు. ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గాజువాక నియోజకవర్గంలో అపరిష్కృతంగా ఉన్న ఉక్కు, ఫార్మాసిటీ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించేందుకు చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలందరూ పనిచేయాలని కోరారు. జనసేన నేత, మాజీ కార్పొరేటర్ దుల్ల లక్ష్మీరామునాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో టీడీపీ వార్డు అధ్యక్షుడు కర్రి దేశేంద్ర, ఇల్లపు వాసు, దాసరి త్రినాథ్, గౌరినాయుడు, ఎం.వెంకటరమణ, ఎం.శ్రీను, డి.రమేశ్, జి.అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.



ఫార్మాసిటీ కాలనీలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న పల్లా శ్రీనివాసరావు

రాష్ట్ర ప్రగతి కోసం టీడీపీ రావాలి

ఆటోనగర్: రాష్ట్ర ప్రగతి కోసం టీడీపీ అధికారంలోకి రావాలనీ, టీడీపీతోనే సమ సమాజ స్థాపన సాధ్యమవుతుందని 'గాజువాక' ఉమ్మడి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. 88వ వార్డు యాదవజగ్గరాజుపేటలో జనసేన, బీజేపీ నాయకులను ఆయన కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ హయాంలో రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరిలా తయారైందని, ఇలాంటి పరిస్థితుల్లో అనుభవం గల చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రి అయితే ప్రగతి సాధిస్తుందన్నారు. తాయిలాలకు ఆకర్షితులవ్వకుండా అందరూ ఆత్మ పరిశీలన చేసుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. టీడీపీతోనే నూతన పరిశ్రమలు రాక సాధ్యమని పేర్కొన్నారు. తొలుత శ్రీరామ మందిరంలో పల్లా శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మొల్లి ముత్యాల నాయుడు, టీడీపీ నాయకులు గొలగాని సన్యాసిరావు, ఉరుకూటి శ్రీనివాసరావు, జి.శివకుమార్, ఎం.కనక రాజు, సత్తిబాబు, పైడిరాజు, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పనగర్‌లో గెడ్డ స్థలం ఆక్రమణ

తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన స్థానికులు

పెందుర్తి, మార్చి 24: జీవీఎంసీ 97వ వార్డు పరిధి పులగానిపాలెం సమీపం అయ్యప్పనగర్ సరిహద్దులో గల సర్వే నంబర్-168, 171-1లో గల గెడ్డ పోరంబోకు ప్రభుత్వ స్థలాన్ని పలువురు ఆక్రమించి విక్రయిస్తున్నారంటూ కొంతమంది పెందుర్తి తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. పులగానిపాలెం, చినముషిడివాడ వుడాకాలనీ శివారున గల లేఅవుట్‌ను ఆనుకుని ఉన్న ఈ గెడ్డ పోరంబోకు స్థలం విలువైనది కావడంతో ఆక్రమణదారుల కన్ను దీనిపై పడిందని, దీంతో ఈ స్థలం తమ ఆధీనంలో ఉందంటూ కొంతమంది పత్రాలు చూపుతూ గతంలోనే మొక్కలు నాటారన్నారు. ఇందులో గల సుమారు 0.50 సెంట్ల స్థలానికి అన్ని పత్రాలు ఉన్నాయంటూ రెవెన్యూ కింది స్థాయి సిబ్బంది సహకారంతో ఆక్రమించేందుకు యత్నిస్తున్నారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ స్థలంలో రాత్రికి రాత్రే అక్రమంగా బోరు తవ్వకాలు జరిపారన్నారు. ఈ స్థలానికి సంబంధించి తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించారని, రెవెన్యూ రికార్డులలో ఇది ప్రభుత్వ గెడ్డ భూమిగా నమోదైందని వివరించారు. అందువల్ల ఈ స్థలాన్ని పరిరక్షించాలని కె.ముత్యాలనాయుడుతో పాటు మరికొంతమంది తహసీల్దార్‌కు ఇచ్చిన ఫిర్యాదులో కోరారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టి ప్రభుత్వస్థలమని నిర్ధారణ అయితే పరిరక్షణ చర్యలు చేపడతామని తహసీల్దార్ బంగార్రాజు తెలిపారు.



ఆక్రమణకు గురవుతున్న స్థలం

ఘనంగా మట్టల ఆదివారం వేడుకలు



బుచ్చిరాజుపాలెంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

గోపాలపట్నం, మార్చి 24: స్థానిక బుచ్చిరాజుపాలెంలోని జయప్రకాశ్‌నగర్ ఎరుషలేము ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో మట్టల ఆదివారం (పామ్ సండే) వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘ కాపరి పీస్ ఏంజెల్ బ్లెస్సీ ఆధ్వర్యంలో సండే స్కూల్ పిల్లలు ర్యాలీ నిర్వహించారు. గుడ్ ఫ్రైడే ముందు వచ్చే ఆదివారం ఈ వేడుకలను నిర్వహిస్తారని చర్చి నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఎరుషలేము సంఘ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతంలోని మల్కాపురం, శ్రీహరిపురం, రామకృష్ణపురం, సింధియా ప్రాంతాల్లో మట్టల ఆదివారం వేడుకలను నిర్వహించారు. ఇందులో భాగంగా క్రైస్తవ సోదరులు మట్టలు పట్టుకుని, ఏసుక్రీస్తు పాటలను ఆలపిస్తూ పురవీధుల్లో ర్యాలీలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు మాట్లాడుతూ ఏసుక్రీస్తు నిజమైన దేవుడని, ఆయన విశ్వంలో ఉన్న జనాలను ప్రేమించమన్నారన్నారు.

వేపగుంట: ఇక్కడి ముత్యాలమ్మకాలనీ బైబిల్ మిషన్ సమృద్ధి గృహలో క్రైస్తవ సోదరులు మట్టల ఆదివారం వేడుకలను నిర్వహించారు. ఈత కొమ్మలు పట్టుకుని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మట్టలను, క్రీస్తు బోధనలు రాసిన ప్లకార్డులతో ర్యాలీ చేపట్టారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కాంక్షిస్తూ 40 రోజుల ఉపవాస దీక్ష ముగిసిన సందర్భంగా మట్టల పండుగను నిర్వహించినట్టు రెవరెండ్ ఫాదర్ సీహెచ్ సుందరరావు పేర్కొన్నారు. డేనిష్, ప్రభు జకర్యా, సందీప్, అబ్రహమ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్.ఎ.డి.జంక్షన్: గ్రేటర్ 90వ వార్డు పరిధి సుసర్లకాలనీ సమీపంలోని సేవియర్ లూథరన్ చర్చి సంఘం ఆధ్వర్యంలోనూ మట్టల ఆదివారం వేడుకలను జరిపారు. పలువురు యువకులు, విద్యార్థులు మట్టలు, ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. చర్చి ఫాదర్ లంకపల్లి జాకబ్ రాజు, తదితరులు పాల్గొన్నారు.



వేపగుంట కూడలిలో ర్యాలీలో పాల్గొన్న క్రైస్తవులు

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 68, 69 వార్డుల్లోని పలు చర్చిలలో మట్టల ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. షీలానగర్‌లోని హయ్యర్ మెమోరియల్ లూథరన్ చర్చి, హరిజన జగ్గయ్యపాలెం కాలనీలోని సియోను ప్రార్థనా మందిరాల్లో క్రైస్తవులు ఈత మట్టలు పట్టుకుని ఏసుక్రీస్తు గీతాలను ఆలపించారు. అనంతరం ర్యాలీలు చేపట్టారు. అలాగే రామ్‌నగర్, అక్కిరెడ్డిపాలెం, తుంగ్లాం చర్చిలలో ఈ వేడుకలను జరిపారు.



కణితిలో రహదారి పేరుకుపోయిన చెత్తాచెదారం



ఆటోనగర్ ఈ-బ్లాక్ వద్ద గుట్టలు గుట్టలుగా వ్యర్థాలు

కణితి, ఆటోనగర్‌లలో పారిశుధ్యం అధ్వానం

తీవ్ర దుర్గంధం, దోమల విజృంభణతో సతమతమవుతున్న ప్రజలు

అధికారులు చర్యలు చేపట్టాలని వేడుకోలు

ఆటోనగర్, మార్చి 24: జీవీఎంసీ 87వ వార్డు పరిధి కణితి, ఆటోనగర్ ఈ-బ్లాక్‌లలో పారిశుధ్యం అధ్వానంగా మారింది. పలు పరిశ్రమల నిర్వాహకులు ఇష్టానుసారంగా ప్లాస్టిక్, రబ్బరు, రసాయన వ్యర్థాలను ప్రధాన రహదారులకు ఇరుపక్కలా డంపింగ్ చేస్తున్నారు. ఈ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించాల్సిన ఏపీఐఐసీ, ఐలా సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో గుట్టలు, గుట్టలుగా వ్యర్థాలు, చెత్తాచెదారం పేరుకుపోయి తీవ్ర దుర్గంధంతో సతమతం అవుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికితోడు దోమలు విజృంభిస్తున్నందున అనారోగ్యాలకు గురవుతున్నామని వాపోతున్నారు. పందులు, కుక్కలు పోరుకుపోయిన చెత్తాచెదారాన్ని చెల్లాచెదురు చేస్తుండడంతో ఆయా పరిసర ప్రాంతాలు మరింత దుర్భరంగా మారుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. చెత్తకుప్పలను ఎప్పటికప్పుడు తరలించకపోవడంతో కొందరు ఆకతాయిలు తరచూ వ్యర్థాలకు నిప్పు పెండుతుండడంతో భరించరాని కంపు, పొగతో నానాపాట్లు పడుతున్నామని తిరుమల నగర్, కణితి రహదారిలో రాకపోకలు సాగించే వాహనదారులు, సమీప పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థాలను తరలించాలని పలువురు కోరుతున్నారు.

నూకాంబిక ఆలయం ప్రారంభం

అగనంపూడి, మార్చి 24: గ్రేటర్ 85వ వార్డు పరిధి పెదమడకలో రామారావు, అనురాధ దంపతుల సాయంతో నిర్మించిన నూకాంబిక ఆలయాన్ని ఆదివారం ప్రారంభించారు. వేద పండితుల మంత్రోచరణల మధ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పూజల్లో గాజువాక క్రైమ్ సీఐ కె.శ్రీనివాసరావు, స్థానిక నాయకులు ఎం.వెంకటరమణ, వి.నారాయణరావు, శ్రీనివాసరావు, ఎం.శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు ఆస్పత్రిలో ముగిసిన వైద్య శిబిరం

ఉక్కుటౌన్‌షిప్, మార్చి 24: స్టీల్‌ప్లాంట్ జనరల్ ఆస్పత్రిలో లీ హెల్త్ డొమైన్, లీ ఫార్మా లిమిటెడ్, జేసీఐ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమైందని వైద్య బృందం పేర్కొంది. ఆదివారం నాటి శిబిరానికి సుమారు ఆరు వందల మంది విచ్చేసి వైద్య సేవలు పొందారన్నారు. అవసరమైన వారికి మందులు అందజేశామన్నారు. ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని సంస్థల డైరెక్టర్ ఆళ్ల లీలారాణి తెలిపారు.



గణబాబుకు హారతిచ్చి బొట్టు పెడుతున్న మహిళలు

52వ వార్డులో గణబాబు ప్రచారం

ఎన్.ఎ.డి.జంక్షన్, మార్చి 24: జీవీఎంసీ 52వ వార్డు పరిధి కరాస పరిసర ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం టీడీపీ పశ్చిమ నియజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే పి.గణబాబు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో నిత్యావసర సరకుల ధరలతో పాటు విద్యుత్ బిల్లులు విపరీతంగా పెంచి పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచారన్నారు. కేవలం సంక్షేమం పథకాల పేరుతో అభివృద్ధిని గాలికొదిలేసిన వైసీపీకి రానున్న ఎన్నికల్లో ప్రజలంతా తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కరాసలోని దుర్గాలమ్మ, బంగారమ్మ ఆలయాల నుంచి పాత కరాస, న్యూ కరాస, పరిసర ప్రాంతాల్లోని ఇంటింటికీ వెళ్లి తనను ఎమ్మెల్యేగా మళ్లీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వాసుదేవరావు, తిరుమలరావు, మూర్తి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకులతో ఆత్మీయ సమ్మేళనం

జీవీఎంసీ 90వ వార్డు పరిధి బుచ్చిరాజుపాలెంలోని బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులతో గణబాబు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ నిరంకుశ పాలనకు ముగింపు పలికేందుకు కూటమి సాయంతో రానున్న ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెబుదామన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జిలు, ఇతర మౌలిక వసతుల కల్పనలో బీజేపీ సహకారంతో ఎంతో ప్రగతి సాధించామన్నారు. సమావేశంలో బీజేపీ నగర అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర, 'పశ్చిమ' కన్వీనర్ దాడి పురుషోత్తమ వెంకటరమేశ్, కార్పొరేటర్ బొమ్మిడి రమణ, నాయకులు బాలరాజేశ్వరరావు, విజయబాబు, జ్యోతి, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

గాజువాక సమస్యలను అజెండాలో చేర్చాలి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రతినిధులు

గాజువాక, మార్చి 24: త్వరలో జరగనున్న ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులందరూ గాజువాకలోని ప్రధాన సమస్యలను పరిష్కరిస్తామని తమ ఎజెండాలో చేర్చాలని అపార్టుమెంటు వెల్ఫేర్ అసోసియేషన్, రెసిడెంట్ కాలనీ అసోసియేషన్ ఫెడరేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. గాజువాకలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, ఇంటి పన్ను తగ్గించాలని, చెత్త పన్ను విధించరాదని, విద్యుత్ చార్జీలు తగ్గించాలని, స్టేడియం, కల్యాణ మండపాలు, రోడ్లను, కొండవాలు ప్రాంతాల్లో మెట్లు నిర్మించాలని, బెల్టు షాపులను నిర్మూలించాలని, పబ్లిక్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలన్న అంశాలను ఎజెండాలో చేర్చాలని పేర్కొన్నారు. అదేవిధంగా వారపు సంతల కోసం స్థలాలు కేటాయించాలని, ప్రజలకు తాగునీటిని నిరంతరం అందజేయాలని, టోల్‌గేటును తొలగించాలని, హౌస్ కమిటీ సమస్యను పూర్తిగా పరిష్కరించాలన్న అంశాలను ఎజెండాలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రతినిధులు ఎం.రమేశ్‌కుమార్, కె.కిరీటం, గురప్ప, ఎస్‌వీకే పరశురాం, పి.త్రినాథ్‌స్వామి, పి.లక్ష్మణ్‌స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ముడుపులు ఇవ్వకపోవడం వల్లే ఆరోపణలు

స్టీల్‌ప్లాంట్ ఆంధ్రకేసరి కళాక్షేత్రం కార్యదర్శి సత్యనారాయణ



రికార్డు చూపుతున్న సత్యనారాయణ

ఉక్కుటౌన్‌షిప్, మార్చి 24: స్టీల్‌ప్లాంట్ ఆంధ్రకేసరి కళాక్షేత్రం (సీడబ్ల్యూసీ-2) కార్యదర్శిగా నిజాయితీగా కార్యక్రమాలు చేసి కచ్చితమైన లెక్కలు చూపిస్తూ ముందుకు సాగుతున్న తనను ఉక్కు గుర్తింపు యూనియన్ నాయకులు ప్రతినెలా ముడుపులు ఇవ్వాలని ఒత్తిడి చేసినట్టు సీడబ్ల్యూసీ-2 మాజీ కార్యదర్శి సత్యనారాయణ పేర్కొన్నారు. స్టీల్‌ప్లాంట్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముడుపులు ఇవ్వకపోతే కమిటీ, యూనియన్ నుంచి తొలగించాల్సి వస్తుందని గుర్తింపు యూనియన్ నాయకులు హెచ్చరించారన్నారు. కళాక్షేత్రానికి సంబంధించి ప్రతి విషయాన్ని తాను రికార్డు చేశానన్నారు. ఏ చిన్న తప్పునకు ఆస్కారం లేకుండా చేస్తే తనపై లేనిపోని ఆరోపణలు చేయడం తగదన్నారు. తనపై తప్పుడు కేసులు పెట్టిన వారిపై న్యాయ పోరాటం చేస్తానన్నారు.

'బండారు' ఆరోగ్యం బాగుండాలంటూ పూజలు



కొబ్బరికాయలు కొడుతున్న కార్యకర్తలు

గోపాలపట్నం, మార్చి 24: మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత బండారు సత్యనారాయణమూర్తి అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతుండడంతో ఆయన త్వరగా కోలుకోవాలని, ఆరోగ్యం బాగుండాలని కోరుతూ సత్తివానిపాలెంలోని సత్తెమ్మ ఆలయంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పూజలు చేశారు. టీడీపీ వార్డు అధ్యక్షుడు ఒమ్మి సత్యం ఆధ్వర్యంలో కార్యకర్తలు ఆలయ ఆవరణలో 101 కొబ్బరికాయలు కొట్టారు.

'రెవెన్యూ యాక్ట్‌తో రైతులకు ఇబ్బందులు'

గోపాలపట్నం, మార్చి 24: వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన రెవెన్యూ యాక్ట్ వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే, టీడీపీ 'పశ్చిమ' అభ్యర్థి పి.గణబాబు అన్నారు. ఆదివారం సాయంత్రం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కడపలో చేనేత కుటుంబీకులు ఆత్మహత్య చేసుకోవడానికి ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. విశాఖను గంజాయి, డ్రగ్స్ హబ్‌గా మార్చిందన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో వైసీపీకి తగిన గుణపాఠం చెబుతారన్నారు.

గాజువాక: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ బదలాయింపు చట్టం వల్లే కడప జిల్లా ఒంటిమిట్టలో చేనేత కార్మికుని కుటుంబ ఆత్మహత్యలకు కారణమైందని టీడీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు తమ్మిన విజయ్‌కుమార్ అన్నారు. గాజువాకలో టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటువంటి ఆత్మహత్యలు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న హత్యలని ఆయన ఆరోపించారు. ఈ ఆత్మహత్యలకు కారణమైన వైసీపి నాయకులు, అధికారులపై తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు తమ్మిన విజయ్‌కుమార్, టి.శివప్రసాదరావు, పి.వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు

92వ వార్డులో జనసేన కార్యాలయం ప్రారంభం

వేపగుంట, మార్చి 24: గ్రేటర్ 92వ వార్డు పరిధి నాయుడుతోట బంటా కాలనీలో జనసేన పార్టీ కార్యాలయాన్ని ఆదివారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు వందమంది మహిళలు, యువత జనసేన పార్టీలో చేరగా, వారికి ఆ పార్టీ పెందుర్తి నియోజకవర్గ అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'పెందుర్తి'లో అభివృద్ధి మళ్లీ గాడిలో పడాలంటే ఉమ్మడి అభ్యర్థినైన తనను గెలిపించాలని కోరారు. జనసేన, బీజేపీ నాయకులు పి.పార్వతి, రామునాయుడు, నాగరాజు, సురేశ్, జగన్మోహన్‌పాత్రుడు, వాసు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మట్టల ఆదివారం



ఊరేగింపుగా వస్తున్న క్రైస్తవ సోదరులు

జ్ఞానాపురం, మార్చి 25: జ్ఞానాపురం పునీతపేతేరు దేవాలయం వద్ద ఘనంగా మట్టల ఆది వారంకార్యక్రమాన్ని నిర్వహించారు. యెరుషలేము పట్టణంలో ప్రభువు వచ్చే సమయంలో నాడు విశ్వాసు లు ఖర్జురపు మట్టలను పట్టుకొని ఆనందంతో ఆహ్వానించేవారు. అదే కొనసాగింపుగా గుడ్ ఫ్రైడే ముందు ఆదివారం ప్రపంచ వ్యాప్తంగా ఈ మట్టల ఆదివారం నిర్వహిస్తుంటారు. జ్ఞానాపురంలో జరిగిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విశ్వాసులు, ఫాదర్లు జాన్‌ప్రకాశ్, వెళాంగణి రావు, ప్రభాకర్ పాల్గొన్నారు.

45 మద్యం బాటిళ్లు స్వాధీనం

పద్మనాభం, మార్చి 24 : మండలంలోని రెండు గ్రామాల్లో అక్రమంగా మద్యం అమ్మకాలు చేస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్టు పద్మనాభం పోలీసులు చెప్పారు. గంధవరం గ్రామంలో మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారం మేరకు సీఐ శ్రీధర్ ఆధ్వర్యంలో ఎస్సై సురేష్ సిబ్బందితో కలిసి దాడి చేసి కొట్యాడ అప్పారావు వద్ద 30 బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. అలాగే పొట్నూరు గ్రామంలో కంచర్ల పెంటమ్మ వద్ద 15 బాటిళ్లు పట్టుకున్నారు. బాటిళ్లు స్వాధీనం చేసుకొని ఏపీ ఎక్సైజ్ చట్టం ప్రకారం ఇద్దరిపై కేసు నమోదు చేసి, సెక్షన్ 41 నోటీసు జారీ చేసినట్టు ఎస్సై సురేష్ చెప్పారు.

ఘనంగా సైన్స్ ఒడిస్సి

అక్కయ్యపాలెం, మార్చి 24: సాలిగ్రామపురం నాలుగు లేన్ల రహదారికి ఆనుకుని ఉన్న భారతీయ విద్యా భావన పబ్లిక్ స్కూల్‌లో ఆదివారం సైన్స్ ఒడిస్సి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డీఈవో ఎల్. చంద్రకళ, సెంటర్ ఆఫ్ పాలసీ స్టడీస్ డైరెక్టర్ ఎ.ప్రసన్నకుమార్ హాజరై మాట్లాడారు. ఒలింపిక్ అసోసియేషన్ చైర్మన్ టీఎస్సార్ ప్రసాద్, జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వర్మ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫైర్ సర్వీసెస్ విశాఖ డైరెక్టర్ సునీల్ మహంతి, కేవీ గుప్తా,ప్రిన్సిపాల్ కుమారి,ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

వాలీబాల్ విజేతలు రైల్వే, కిట్ వర్సిటీ



వాలీబాల్ విజేతలుగా నిలిచిన తూర్పుకోస్తా రైల్వే జట్టు

విశాఖపట్నం (స్పోర్ట్సు), మార్చి 24: తూర్పుకోస్తారైల్వే స్పోర్ట్సు అసోసియేషన్ వాల్తేరు డివిజన్ నిర్వహించిన నాల్గవ డీఆర్ఎం కప్ ఆలిండియా వాలీబాల్ టోర్నీ పురుషుల విభాగంలో ఆతిథ్య తూర్పుకోస్తారైల్వే, మహిళల విభాగంలో కిట్ యూనివర్సిటీ భువనేశ్వర్ చాంపియన్స్‌గా నిలించింది. పురుషుల విభాగంలో ప్రకాశం, కృష్ణా జిల్లాలు ద్వితీయ తృతీయ స్థానాలను సాధించగా...మహిళల కేటగిరిలో పీకేఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ చెన్నై, ఎన్‌బీపీ ట్రస్టు బెజవాడ ద్వితీయ, తృతీయ స్థానాలను దక్కించుకున్నాయి. పురుషుల విభాగంలో బెస్ట్ అటాకర్‌గా కల్యాణ్ (ప్రకాశం), బ్లాకర్‌గా సిద్ధార్థ్ (కృష్ణా), సెట్టర్‌గా ప్రశాంత్ (రైల్వే)....మహిళల కేటగిరిలో సింధూర, విద్యశ్రీ, అశ్వతిలు బెస్ట్ అటాకర్, లిబ్రో, సెట్టర్‌గా నిలిచారు. టోర్నీ ముగింపు కార్యక్రమానికి డీఆర్ఎం సౌరబ్‌ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేశారు. ఏడీఆర్ఎం సుధీర్‌కుమార్ గుప్తా, స్పోర్ట్సు ఆఫీసర్ ప్రవీణ్ భాటి, ప్ర.ధాన కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్, రైల్వే వాలీబాల్ కార్యదర్శి సతీష్ పాల్గొన్నారు.

రోడ్డుపై వ్యర్థాలు.. రాకపోకలకు అవస్థలు

- శాంతిపురంలో పద్మశ్రీ హాస్పిటల్ రోడ్డులో దుస్థితి

అక్కయ్యపాలెం, మార్చి 24 : గ్రేటర్ 26వ వార్డు శాంతిపురంలోని నాలుగు లేన్ల రహదారికి ఆనుకుని ఉన్న పద్మశ్రీ హాస్పిటల్ వెళ్లే రోడ్డుపైనే డెబ్రిస్, భవన నిర్మాణ సామగ్రి వేస్తుండడంతో వాహనచోదకులు, పాదచారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ ప్రాంతంలో ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన ఇటుకలు, సిమెంట్ వ్యర్థాలను రోడ్డుపై డంప్‌చేస్తుండడం తీవ్ర అవస్థలు పడుతున్నట్టు స్థానికులు చెబుతున్నారు.



శాంతిపురంలో రోడ్డుపైనే వేసిన డెబ్రిస్

అసలే ఇరుకురోడ్డు దానికితోడు ఇటువంటి వ్యర్థాలను కొంతమంది వేసి రోజుల కొద్దీ తొలగించకుండా వదిలేస్తున్నారని తెలిపారు జీవీఎంసీ సిబ్బంది, సచివాలయం ఉద్యోగులు



భవన నిర్మాణ సామగ్రి ఇలా..

చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ డెబ్రిస్ తొలగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

మత్స్య పరిశ్రమ ఉత్పత్తుల ఎగుమతులకు ఇబ్బందిలేకుండా చూడాలి

- విశాఖ మెకానైజ్డ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జానకీరామ్

మహారాణిపేట, మార్చి 24: డ్రగ్స్ పట్టుబడిన నేపథ్యంలో స్థానిక హార్బర్‌లో మత్స్య పరిశ్రమకు చెందిన ఎగుమతులకు విఘాతం నెలకొంటోందని, ఈ స్థితిలో డ్రగ్స్ దిగుమతి అయిన విశాఖ కంటెయినర్ టెర్మినల్‌ను సీబీఐ తన విచారణ పరిధిలోకి తీసుకుని దర్యాప్తు చేపట్టి ఇబ్బందులులేకుండా చూడాలని విశాఖ మెకానైజ్డ్ బోట్ ఆపరేటర్సు అసోసియేషన్ అధ్యక్షుడు వాసుపల్లి జానకీ రామ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఫిషింగ్ హార్బర్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం మత్స్య పరిశ్రమ ద్వారా ఇతర దేశాలకు ఎగుమతి చేసే ఆక్వా ఉత్పత్తులపై నిషేధం విధించే ప్రమాదం నెలకొందని, ఇప్పటికే విదేశాలలో ఏపీ ఎగుమతులపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. డ్రగ్స్ దిగుమతి చేసుకున్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న సంధ్యా ఆక్వా సంస్థతో సహా దాని అనుబంధ కంపెనీల లైసెన్సులు రద్దు చేయాలని ఉన్నతస్థాయిలో ఫిర్యాదు చేస్తామన్నారు. స్థానిక హార్బర్‌లో ప్రైవేట్ ఆధ్వర్యంలో కంటెయినర్ పోర్టు ఇష్టారాజ్యంగా నడుస్తోందని రోపించారు. మత్స్యకారుల భూములతో నిర్మించిన కంటెయినర్ టెర్మినల్ అక్రమ వ్యాపారాలకు అడ్డాగా మారినట్టు ప్రస్తుత




మాట్లాడుతున్న జానకీరామ్

పరిణామాల ద్వారా అర్థమవుతోందన్నారు. తక్షణమే వీసీటీపీఎల్‌ను విశాఖ పోర్టు ట్రస్టు స్వాధీనం చేసుకోవాలని చేశారు. కస్టమ్ శాఖ వైఫల్యంతో విశాఖకు డ్రగ్స్ వంటి ప్రమాదకరమైన పదార్థాలు దిగుమతి అవుతున్నట్టు ఆయన ఆరోపించారు.

నేడు పైడితల్లమ్మ తొలేళ్ల ఉత్సవం

కంచరపాలెం, మార్చి 24: ఆర్పీపేటలో నిర్వహించనున్న గ్రామ దేవత పైడితల్లమ్మ ప్రధాన పండగకు ఏర్పాట్లు పూర్తయాయ్యాయి. సోమవారం అమ్మవారి తొలేళ్ల ఉత్సవం జరగనున్నది. మంగళవారం ప్రధాన పండగ. ఈ అమ్మవారి ఉత్సవాలు సందర్భంగా స్థానిక రైల్వే గేటు వద్దనున్న అమ్మవారి పుట్ట బంగారం గుడి, ప్రధాన ఆలయాలను విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా అలంకరించారు. తొలేళ్ల ఉత్సవం సందర్భంగా సాంప్రదాయ ప్రకారం గ్రామస్తులు, భక్తులు అమ్మవారి ప్రతిమలను నగరంలో పాతజైలు రోడ్డు సమీపంలోని బంగారమ్మ గుడి వద్ద నుంచి ఊరేగింపుగా రానున్నారు. ఉత్సవాల సందర్భంగా వివిధ సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.



అమ్మవారు

విష్ణుకుమార్‌రాజు ఎన్నికల ప్రచారం

అక్కయ్యపాలెం, మార్చి 24: గ్రేటర్ 43వ వార్డు టీడీపీ అధ్యక్షుడు బొడ్డేటి మోహన్‌రావు శ్రీదేవి ఆధ్వర్యంలో ఆదివారం బీజేపీ మాజీ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగ్గారావు బ్రిడ్జి ఏరియా, యలమంచిలి వారి వీధి తదితర ప్రాంతాల్లో పర్యటించి కమలం గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. టీడీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్‌నూ గెలిపించాలని కోరారు.



ప్రచారం చేస్తున్న విష్ణుకుమార్‌రాజు

'గీతం, ఎన్టీఆర్ ట్రస్ట్‌ల వైద్య సేవలు భేష్'

మద్రిపాలెం: గీతంయూనివర్సిటీ, ఎన్‌టీఆర్ సేవా ట్రస్ట్‌లు సామాజిక సేవల్లో ముందున్నట్టు ఉత్తర నియోజకవర్గ మా జీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు అన్నారు. మద్రిపాలెం మహారాణివీధిలో గీతంవర్సిటీ సహ కారంతో టీడీపీ వార్డు అధ్యక్షుడు కార్తీక్‌కుట్టా ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరంలో ఆయన మాట్లాడారు. టీడీపీ విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీని వాసరావు, నేతలు సనపల వరప్రసాద్, కొలుసు సత్యారావు, పీలా రమణ, జె.జగదీష్‌కుమార్, పప్పు అప్పలరాజు, తీస్టార్ వాకర్స్ క్లబ్ సభ్యులున్నారు.

ఎంపీ స్థానాలకు కూటమి అభ్యర్థులు వీరే

అనకాపల్లి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి లోక్‌సభ స్థానం నుంచి కూటమి అభ్యర్థిగా ఎవరు పోటీ చేస్తారన్న ఉత్కంఠకు తెరపడింది. పొత్తులో భాగంగా భారతీయ జనతా పార్టీకి కేటాయించిన ఈ నియోజకవర్గం నుంచి రాజ్యసభ సభ్యుడు, సీనియర్ నేత సీఎం రమేశ్ పోటీ చేయనున్నారు. ఈ మేరకు బీజేపీ కేంద్ర నాయకత్వం ఆదివారం అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా సీఎం రమేశ్ పేరును ప్రకటించింది.

టీడీపీతో సీఎం రమేశ్ రాజకీయ ప్రస్థానం

కడప జిల్లా పోట్లదుర్తి గ్రామంలో మునిస్వామినాయుడు, రత్నమ్మ దంపతులకు 1965 జూన్ 12న సీఎం రమేశ్ జన్మించారు. ఆయనకు భార్య సీఆర్ శ్రీదేవి, కుమారుడు రిత్విక్, కుమార్తె రిత్విన్ ఉన్నారు. రిత్విక్ ప్రాజెక్టు పేరుతో వ్యాపార రంగంలో ఉన్న సీఎం రమేశ్.. 1997లో టీడీపీలో చేరారు. చిత్తూరు జిల్లా ప్రచార కార్యదర్శిగా, జిల్లా ఎన్నికల ఇన్‌చార్జిగా పనిచేశారు. తరువాత టీడీపీ కేంద్ర కమిటీ సభ్యుడిగా, 2009లో టీడీపీ ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. టీడీపీ తరఫున 2012లో రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 2018లో రెండోసారి టీడీపీ తరఫున రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. గత సాధారణ ఎన్నికల తరువాత బీజేపీలో చేరారు. అప్పటి నుంచి బీజేపీలోనే కొనసాగుతున్నారు. పొత్తులో భాగంగా అనకాపల్లి ఎంపీ స్థానం బీజేపీకే కేటాయించడంతో సీఎం రమేశ్‌కు అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కాగా ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడం రమేశ్‌కు ఇదే తొలిసారి.

అరకులోయ ఎంపీ అభ్యర్థిగా కొత్తపల్లి గీత

అరకులోయ ఎంపీ అభ్యర్థిగా కొత్తపల్లి గీత పేరును బీజేపీ ప్రకటించింది. ఈమె 2014 నుంచి 2019 నుంచి అరకులోయ ఎంపీగా పనిచేశారు. తూర్పుగోదావరి జిల్లా తిమ్మాపురం గ్రామానికి చెందిన గీత గ్రూప్- 1 అధికారిగా పనిచేశారు. రాజకీయాల పట్ల ఆసక్తి ఉండడంతో ఉద్యోగాన్ని వదిలేసి 2013లో వైసీపీలో చేరారు. 2014లో అరకులోయ ఎంపీ గా విజయం సాధించారు. 2018లో జనజాగృతి పేరిట రాజకీయ పార్టీని ఏర్పాటు చేసి 2019లో దానిని బీజేపీలో విలీనం చేశారు. 2023 ఆగస్టులో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా నియమితులయ్యారు. తాజాగా తిరిగి అరకులోయ ఎంపీ స్థానం నుంచి పోటీ చేసేందుకు బీజేపీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

'టైగర్ ట్రయంఫ్' సన్నాహక సదస్సు



కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న భారత్, యూఎస్ నేవీల సిబ్బంది

విశాఖపట్నం, మార్చి 24 : విశాఖ సాగర తీరంలో జరగనున్న టైగర్ ట్రైయంఫ్ - 24 విన్యాసాలకు సంబంధించిన ఆదివారం సన్నాహక సదస్సు జరిగింది. తూర్పు నావికాదళం మారిటైమ్ వార్‌ఫేర్ సెంటర్‌లో జరిగిన ఈ సదస్సులో భారత్, యూఎస్ నేవీలకు చెందిన అధికారులు, సిబ్బంది ఇందులో పాల్గొన్నారు. విన్యాసాలు ఎలా నిర్వహించాలన్న అంశాలపై ఇరు దేశాల నేవీ అధికారులు చర్చించారు.

దాతల కోసం ఎదురుచూపులు

... 5వ పేజీ తరువాయి

సమ్మతి మేరకు చేయడం. 2015 నుంచి 2019 వరకు కెడావర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌లో భాగంగా 457 మందికి కిడ్నీ మార్పిడి, 192 మందికి లివర్, 73 మందికి హార్ట్, 92 మందికి లంగ్స్, ఒకరికి పాంక్రియాస్ మార్పిడి శస్త్రచికిత్సలను చేశా రు. లైవ్ ట్రాన్స్‌ప్లాంటేషన్ అంటే బతికి ఉండగానే కొన్ని అవ యవాలను దానం చేసే అవకాశముంది. కుటుంబ సభ్యులకు, దగ్గరి బంధువులకు కొన్ని అవయవాలు దానం చేయవచ్చు. దీన్ని లైవ్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ అంటారు. ఇందుకోసం లివర్‌లో నాలుగో వంతు, కిడ్నీలో ఒకటి, బోన్ మ్యారో వంటివి ఇవ్వవచ్చు. గడిచిన తొమ్మిదేళ్లలో లైవ్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటే షన్స్ అధికంగా జరిగాయి. వీటిలో కిడ్నీ 2,498 మందికి, లివర్ 30 మందికి మార్పిడి చేశారు.

అవగాహనతోనే ముందుకు

గతంతో పోలిస్తే కెడావర్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్స్ పెరి గాయి. ప్రమాదాల్లో బ్రెయిన్‌డెడ్‌గా నిర్ధారణ అయిన వారి అవయవాలు అందించేందుకు ఎక్కువ మంది ముందుకు వస్తుండడంతో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల జీవితాల్లో వెలుగులు ప్రసరిస్తున్నాయి.అవయవ దానిపై స్వచ్ఛంద సంస్థలు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాయి.

ఐపీఎల్ టికెట్లకు ఫుల్ డిమాండ్

... 5వ పేజీ తరువాయి

క్రీడాభిమానుల చూపులన్నీ ఈనెల 31న ఢిల్లీ క్యాపిటల్స్, చెన్నై సూపర్‌కింగ్స్ మధ్య జరిగే మ్యాచ్‌పైనే ఉన్నాయి. ధోనీ కొట్టే హెలికాప్టర్ షాట్‌లను మరోసారి ప్రత్యక్షంగా వీక్షించేందుకు అభిమానులు ఉవ్విళ్లూరుతున్నారు. ఫిబ్రవరి 24, 2019న ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 మ్యాచ్‌లో ఆడిన ధోనీ...ఆ తర్వాత విశాఖలో జరిగే అంతర్జాతీయ వన్డే, టీ20 మ్యాచ్‌లలో ఆడలేదు. దీంతో ధోనీని చూసేందుకు అవకాశం దక్కలేదు. ఆ తర్వాత అనూహ్యంగా అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ కావడంతో ధోనీ ఆటను ఇక చూడలేమని నిర్ధారించుకున్న అభిమానులకు, ఇక్కడ జరగనున్న ఐపీఎల్ మ్యాచ్ ద్వారా అవకాశం లభించింది. దీంతో ఈనెల 31న ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగే మ్యాచ్ టికెట్ల కోసం ఎదురుచూస్తున్నారు. దీంతో చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్ టికెట్ల ధరలు షాక్ ఇస్తున్నాయి. ప్రారంభ టికెట్ ధర రూ.1,000, ఆ తర్వాత టికెట్ ధర రూ.1500 కావడంతో కొంతమేర నిరుత్సాహానికి గురవుతున్నారు.

నివాస గృహాల్లో గంజాయి నిల్వలు!

... 5వ పేజీ తరువాయి

తీసుకున్న ఇంటికి తీసుకెళుతున్నారు. అక్కడ భద్రపరిచిన తర్వాత, అవకాశం చూసుకుని ఇతర ప్రాంతాలు, రాష్ట్రాలకు బస్సులు, రైళ్లు, కొరియర్ ద్వారా తరలించేస్తున్నారు. గతంలో ఏజెన్సీలో సేకరించిన గంజాయిని స్మగ్లర్లు వాహనాల ద్వారా మైదానప్రాంతానికి తీసుకొచ్చి అక్కడి నుంచి నేరుగా గమ్యస్థానానికి చేర్చేవారు. మరికొందరు గంజాయి రవాణా చేస్తున్నట్టు పోలీసులు గుర్తించకుండా ఉండేందుకు వీలుగా వాహనాల్లో ప్రత్యేక మార్పులు చేసి, అందులో తరలించేవారు. ఇలాంటి జిమ్మిక్కులను పోలీసులు పసిగడుతుండడంతో గంజాయి స్మగ్లర్లకు చెక్ పడింది. దీంతో ఏజెన్సీ నుంచి విద్యార్థుల ద్వారా, ఇతర సరకుల మధ్యలో కొద్ది పరిమాణంలో గంజాయిని పెట్టి నగరానికి తరలించే పథకాలను అమలు చేశారు. ఇలా నగరానికి స్వల్పపరిమాణంలో చేరుతున్న గంజాయిని తాము అద్దెకు తీసుకున్న ఇళ్లలో భద్రపరుస్తున్నారు. అక్కడ ప్రత్యేక ప్యాకెట్ల రూపంలో మార్చి, అవకాశం చూసుకుని కొరియర్, ట్రావెల్స్ రైళ్లలో రహస్యంగా తమిళనాడు, కేరళ, గోవా, ముంబయి వంటి ప్రాంతాలకు తరలించేస్తున్నారు. దీనిపై పోలీసులకు సమాచారం అందడంతో జనావాసాల మధ్య ఇళ్లలో గంజాయినిల్వలపై ప్రత్యేక నిఘా పెట్టారు. గంజాయి స్మగ్లర్లకు ఇల్లు అద్దెకిస్తే ఇంటిని సీజ్ చేయడంతో పాటు యజమానిని కూడా ఎన్‌డీపీఎస్ కేసులో అరెస్టు చేస్తామని జాయింట్ సీపీ ఫకీరప్ప ఆదివారం హెచ్చరించారు.

పంచాయతీలు నిర్వీర్యం!

... 5వ పేజీ తరువాయి

అధికారులు, మంత్రుల పర్యటనల సందర్భంలో వీరినుంచే సమాచారం సేకరిస్తున్నారు. మొత్తంగా ప్రజలు నేరుగా ఎన్నుకున్న సర్పంచ్‌లను పూర్తిగా నిర్వీర్యం చేసి, ఉత్సవ విగ్రహాలుగా మార్చేశారనే ఆరోపణలున్నాయి. రాజ్యాంగం ద్వారా సర్పంచ్‌లకు దఖలుపడిన అధికారాలను కూడా ప్రభుత్వం లాక్కుని మరీ వలంటీర్లకు అప్పగించేసిందని, దీంతో కనీస విలువ లేకుండా పోయిందని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విద్యుత్ బిల్లులకు నిధుల మళ్లింపు

వైసీపీ అధికారంలోకి వచ్చాక 2021 మార్చిలో పంచాయతీ ఎన్నికలు జరిగాయి. అదే ఏడాది ఏప్రిల్‌లో సర్పంచ్‌లు బాధ్య తలు తీసుకున్నారు. 14వ ఆర్థిక సంఘం నుంచి 2019-20 ఏడాది నిధులను 2021 జూన్ తరువాత కేంద్రం విడుదల చేయగా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ బకాయిలకు జమచేసింది. 15వ ఆర్థిక సంఘం (2020-21 నుంచి ఐదేళ్ల కాల పరిమితి) 2020-21కు రెండు విడతలుగా విడుదలైన నిధులనూ లాగేసుకుంది. దీంతో నిధులు, విధులపై సర్పంచ్‌లు ఆందోళనకు దిగడం, ఫిర్యాదులు చేయడంతో కేంద్రం జోక్యం చేసుకుని సర్పంచ్ పేరిట ప్రత్యేకంగా బ్యాంకు ఖాతా తెరిచి పీఎంఎఫ్ఎస్‌కు అనుసంధానం చేసింది. ఇందులో భాగంగా జిల్లాలోని 79 పంచాయతీలకు రూ.6,11, 94,184 నిధులను రెండు విడతలుగా విడుదల చేసింది. 2023-24 తొలి విడత రూ.3,68,99,498 విడుదలయ్యాయి. ఈ లెక్కన 2019-20, 2021-22 నిధులు సుమారు రూ.20 కోట్లు వైసీపీ సర్కారు విద్యుత్ బకాయిల పేరిట జమచేసుకుంది.

మూడేళ్లలో ఒక్క పనీ చేయలేకపోయా



మా పంచాయతీలో 1800 మంది జనాభా ఉన్నారు. సర్పంచ్‌గా ఒక్క పనీ చేయలేకపోయా. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాట నిల బెట్టుకోలేకపోయా. గ్రామం లో మురుగు కాల్వల నిర్మా ణాలకు రూ.18 లక్షలతో 2019లో ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఇంతవరకు ఒక్క అడు గు కూడా పడలేదు. సచివాలయం, వలంటీర్లు వచ్చిన తరువాత సర్పంచ్‌లు ఎందుకూ పనికిరాకుండా పోయారు. రాజ్యాంగం ద్వారా సంక్ర మించిన హక్కులను ప్రభుత్వం లాగేసుకో వడం అత్యంత దారుణం.

- కర్రి రమణ, సర్పంచ్, ఆర్వీపురం, పద్మనాభం మండలం

ప్రేక్షకులు మెచ్చిన చిత్రం



వైజాగ్	-	జగదాంబ
వైజాగ్	-	చిత్రాలయ
గాజువాక	-	మోహిని
గోపాల పట్నం	-	మౌర్య
అనకాపల్లి	-	వెంకటేశ్వర
విజయనగరం	-	ఎస్‌సీఎస్ ఐనాక్స్
శ్రీకాకుళం	-	మారుతి
కోటబొమ్మాళి	-	శ్రీ శివకృష్ణ
నరశన్నపేట	-	వెంకటేశ్వర
పలాస	-	అన్నపూర్ణ
పైడి భీమవరం	-	వెంకటరమణ

CONTACT 9290495533

ఏప్రిల్ 6న బ్రహ్మాండమైన విడుదల

సందీప్ కిషన్, లావణ్యత్రిపాఠి, జాకీష్రాఫ్ నటించిన సైంటిఫిక్ ఫిక్షన్ చిత్రం మీ అభిమాన థియేటర్లలో



CONTACT 9652052424

ANDHRA JYOTHI AJC CLASSIFIEDS

BUSINESS OFFER

★ A Leading and fast growing (IOT-based) HOME AUTOMATION SMART SWITCHES MANUFACTURING COMPANY appointing "DISTRIBUTORS" all across AP&TS. Low investment and good profit returns. www.dveautomation.in +91 8978690369, +91 9959812906, +91 7993775414 AJH-96947

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడీవిటి

For Advertisement Contact : 9963231176, 9966165093

రచనలు ఆలోచింపచేసేలా ఉండాలి

సీతంపేట, మార్చి 24: పాఠకులను ఆలోచింపజేసే విధంగా రచనలు ఉండాలని నాగార్జున యూనివర్సిటీ మాజీ వైస్ చాన్స్‌లర్ ఆచార్య బాల మోహన్‌దాస్ అన్నారు. ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో విశాఖ రచయితల సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ హిందీ అకాడమీ ఉత్తమ హిందీ అనువాద పురస్కార గ్రహీత పారనంది నిర్మల అనువదించిన 12 పుస్తకాలను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన బాలమోహన్ దాస్ మాట్లాడుతూ రచనల్లో సామాజిక ప్రయోజనం ఉండాలన్నారు. రచయితలు ఆచార్య కొలకలూరి ఇనాక్, కె.మధుజ్యోతి, ఛాయాదేవి, విజయచంద్ర కూనపురాజు సారథ్యంలో సాహిత్య సమ్మేళనం నిర్వహించారు. ప్రజల జీవితాల్లోనుంచి వచ్చిన సాహిత్యం పది కాలాలపాటు నిలుస్తుందన్నారు. ఔత్సాహిక రచయితలు సాధన చేయాలని కోరారు. విరసం ప్రతినిధి అడపా రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సాహితివేత్తలు, రచయితలు తదితరులు పాల్గొన్నారు.



అనువాద పుస్తకాలను ఆవిష్కరిస్తున్న ప్రముఖ సాహితీవేత్తలు

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

- జనసేన నేత వంశీ కృష్ణయాదవ్

మహారాణిపేట, మార్చి 24: దక్షిణ నియోజక వర్గంలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తానని జనసేన నేత వంశీ కృష్ణశ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఫిషింగ్ హార్బర్‌లో పర్యటించి ప్రచారం చేశారు. మత్స్య కారుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్ర మంలో శివ ప్రసాద్ రెడ్డి రమేష్, సూర్య తాతాజీ, అరుణ, బంగారు శివ చిన్నారావు తదితరులు పాల్గొన్నారు



ఫిషింగ్ హార్బర్‌లో ప్రచారం చేస్తున్న వంశీకృష్ణ

జగదాంబ కూడలి: ఉమ్మడి అభ్యర్థిగా పోటీచేస్తున్న తనకు ప్రజల ఆశీస్సులు సంపూర్ణంగా అందించాలని జనసేన అభ్యర్థి వంశీ కృష్ణ యాదవ్ కోరారు. ఆదివారం ఎన్నికల కార్యాలయం ఏర్పాటు పరిశీలన నిమిత్తం జగదాంబ జంక్షన్‌కు విచ్చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. బుధవారం నుంచి ఎన్నికల కార్యాలయం ప్రారంభిస్తామన్నారు. అన్ని వర్గాల ప్రజానీకం తన అభ్యర్థిత్వంపై సానుకూలంగా ఉన్నారన్నారు. వైసీపీ పాలనపై యువత, మహిళలు, ఎస్సీ, బీసీ, మత్స్యకారులతో పాటు వ్యాపార వర్గాలు పూర్తి అసంతృప్తితో ఉన్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే పనితీరుపై వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. వైసీపీ పాలనంతా అవినీతి మయంగా సాగుతోందన్నారు.

జ్ఞాన నేత్రంతోనే నిరాకార ఈశ్వరుని దర్శనం

- సద్గురు మాతా సుదీక్ష జి మహారాజ్



ప్రార్థన చేస్తున్న సంయోజకులు

సీతమ్మధార, మార్చి 24: కేవలం సద్గురువు ప్రసాదించే జ్ఞాన నేత్రం ద్వారానే ఈ నిరాకారుడైన ఈశ్వరుడిని దర్శించగలమని సద్గురు మాతా సుదీక్ష జి మహారాజ్ అన్నారు. గురుద్వార కూడలిలోని కావేరి కళ్యాణ మండపంలో సంత్ నిరంకారి మండల్, నిరంకారి మినీ సంత్ సమాగం ఆధ్వర్యంలో మాతాజీ అనుగ్రహ భాషణ చేశారు. ఈ సమాగంనకు ముఖ్య అతిథిగా హైదరాబాద్ నుంచి బెహన్ మోహిని అహూజా విచ్చేసి ఆశీర్వచనలు అందచేశారు. ఈ కార్యక్రమంలో సంచాలక్ రాకేశ్ పాల్, రాజ్‌వీర్, సంయోజకులు ప్రేమ్ మీర్ పూరీ, సహ సంయోజకులు పి.వెంకటరావు, ఎ.వెంకటరావు పాల్గొన్నారు.

క్షయ నిర్మూలనకు సమష్టి కృషి: కలెక్టర్

మహారాణిపేట, మార్చి 24: జిల్లాలో క్షయ మహమ్మారిని శాశ్వతంగా నిర్మూలించేందుకు జిల్లా యం త్రాంగం, వైద్యులు, పారిశ్రామిక వేత్తలు కలసికట్టుగా కృషి చేస్తున్నట్టు కలెక్టర్ ఏ మల్లికార్జున తెలిపారు. ఆదివారం ప్రపంచ క్షయ దినం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ, క్షయ నిర్మూలనా సంస్థ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. ర్యాలీ జడ్పీ వరకు సాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రమం తప్పకుండా మందులు వాడి పౌష్టికాహారంతీసుకోవడం ద్వారా క్షయ వ్యాధిని నిర్మూలించవచ్చని అన్నారు. అనంతరంజడ్పీ సమావేశమందిరంలో క్షయ నిర్మూలనకు కృషి చేసిన వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో పి. జగదీశ్వరరావు, క్షయ నియంత్రణ అధికారి సీహెచ్ పూర్ణేంద్రబాబు,అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీ ప్రారంభిస్తున్న కలెక్టర్ మల్లికార్జున

మరో రెండు సీట్లకు జనసేన అభ్యర్థులు ఖరారు

... 5వ పేజీ తరువాయి

నుంచి సుందరపు విజయకుమార్‌లకు చోటు దక్కింది. విశాఖ దక్షిణం సీటును పెండింగ్‌లో పెట్టారు.

తొలుత టీడీపీ, జనసేన పొత్తులో భాగంగా ఉమ్మడి జిల్లాలో నాలుగు అసెంబ్లీ సీట్లు ఇవ్వాలని జనసేన పార్టీ టీడీపీని కోరింది. పెందుర్తి, భీమిలి, గాజువాక, ఎలమంచిలి స్థానాలను అడిగినట్టు అప్పట్లో ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో గత నెల 24వ తేదీన టీడీపీ, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్ తమ పార్టీల తరఫున పోటీ చేసే అభ్యర్థుల మొదటి జాబితాలను విడుదల చేశారు. అనూహ్యం గా అనకాపల్లి నుంచి జనసేన అభ్యర్థిగా కొణతాల రామకృష్ణ పేరును ప్రకటించారు. కొద్ది రోజుల తరువాత కూటమిలో బీజేపీ చేరడంతో సమీకరణాలు మారిపోయాయి. పెందుర్తి, ఎలమంచిలితోపాటు విశాఖ దక్షిణ నియోజకవర్గాలను జన సేనకు కేటాయించినట్టు వార్తలు వచ్చాయి. అధికారికంగా ప్రకటించనప్పటికీ పార్టీ అధినేత పవన్ కల్యాణ్.. పెందుర్తికి పంచకర్ల రమేశ్‌బాబు, ఎలమంచిలికి సుందరపు విజయకుమార్ పేర్లను ఖరారు చేసి, ఎన్నికల ప్రచారం చేసుకోవాలని చెప్పినట్టు తెలిసింది. విశాఖ దక్షిణ నియోజకవర్గం టికెట్‌పై వంశీకృష్ణ శ్రీనివాస్‌కు కూడా హామీ లభించింది. అయితే ఆదివారం ప్రకటించిన మలివిడత జాబితాలో దక్షిణ నియోజకవర్గం ప్రస్తావనలేకపోవడంతో వంశీకృష్ణతో పాటు జనసేన వర్గాల్లో చర్చ జరుగుతోంది.

పంచకర్ల రమేశ్ బాబు

నగరంలో వ్యాపారం చేసుకునే పంచకర్ల రమేశ్‌బాబు ప్రజారాజ్యం ఏర్పాటుతో రాజకీయాల్లో ప్రవేశించి 2009లో పెందుర్తి నుంచి అసెంబ్లీకి పోటీచేసి విజయం సాధించారు. 2014లో టీడీపీలో చేరి ఎలమంచిలి నుంచి విజయం సాధించారు. గత ఎన్నికల్లో ఇక్కడి నుంచే టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. తరువాత వైసీపీలో చేరి పార్టీ నగర అధ్యక్షుడిగా పనిచేశారు. అక్కడ ఇమడలేక జనసేనలో చేరారు. కూటమి మధ్య సీట్ల పంపకంలో భాగంగా పెందుర్తి నుంచి పంచకర్లకు అవకాశం లభించింది.

సుందరపు విజయకుమార్

ఎలమంచిలి నియోజకవర్గానికి చెందిన సుందరపు విజయకుమార్ తెలుగుదేశం పార్టీతో రాజకీయ జీవితం ప్రారంభించారు. 2014లో ఎలమంచిలి నుంచి పోటీచేసే అవకాశం చివర్లో చేజారింది. తరువాత కొన్నాళ్లకు జనసేనలో చేరి 2019లో ఎలమంచిలి నుంచి పోటీచేసి ఓడిపోయారు. అప్పటి నుంచి పవన్‌కల్యాణ్‌కు సన్నిహితంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు అదే స్థానం నుంచి టికెట్ ఖరారైంది.



పూడికతో ఉన్న గెడ్డ

రాజీవ్ గెడ్డలో పేరుకుపోయిన పూడిక

ఆరిలోవ, మార్చి 24 : జీవీఎంసీ 10వ వార్డు పాత డెయిరీ ఫారం జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న రాజీవ్‌నగర్‌లోని గెడ్డ పూడికలతో నిండిపోయింది. నాలుగు నెలలుగా గెడ్డలో పూడికలు తీయకపోవడంతో విపరీతమైన దుర్వాసన వస్తోంది. గెడ్డ పక్కనుంచి ప్రతిరోజూ పదుల సంఖ్యలో భక్తులు లక్ష్మీనారాయణ ఆలయానికి వస్తుం టారు. వారంతా దుర్వాసనకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పూడికల వల్ల దోమలు, ఈగల వ్యాప్తి కూడా అధికంగా ఉంది. అధికారులు తక్షణమే స్పందించి గెడ్డలో పూడికతీతకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

సాలిపేటలో లక్ష్మీ గణపతి హోమం

ఆరిలోవ, మార్చి 24 : పెదగదిలిలోని సాలిపేటలో అభయ గణపతి ఆలయం ఐదో వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. ముందుగా స్వామివారిని పట్టు వస్త్రాలతో అలంకరించి, లక్ష గరిక పూసతో పూజ జరిపారు. అనంతరం వేద పండితుడు దుర్గా ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో హోమం నిర్వ హించారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో అన్నసమారాధన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు వానపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శివపార్వతుల కల్యాణం

ఎంవీపీ కాలనీ, మార్చి 24 : ఎంవీపీ కాలనీ ఆళ్వార్ దాస్ మైదానంలో ఆదివారం శివ పార్వతుల కల్యాణం, శత రాజ శ్యామల హోమం నిర్వహించారు. కామాఖ్యామృత శోధన సంస్థ ఆధ్వర్యంలో ఉదయం 7 నుంచి 9 గంటల వరకు శత రాజ శ్యామల హోమం జరగ్గా, మధ్యాహ్నం 1 గంట వరకూ శివ పార్వతుల కల్యాణం జరిపారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను పుర వీధుల్లో ఊరేగించారు.

చర్మ వ్యాధులు, చికిత్సా విధానంపై శిక్షణ

ఎండాడ, మార్చి 24 : చిన్నారుల్లో కనిపించే చర్మ వ్యాధులు, అవి సోకడానికి గల కారణాలు, చికిత్సా విధానాలపై రాష్ట్రంలోని పీజీ వైద్య విద్యార్థులకు గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్సర్) డిపార్ట్‌మెంట్ ఆఫ్ డెర్మిటాలజీ, వెనిరీయాలజీ, అండ్ లెప్రసీ (డీవీఎల్) విభాగం ఆధ్వర్యంలో ఆదివారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిమ్సర్ ప్రో వీసీ డాక్టర్ బి. గీతాంజలి, డీన్ డాక్టర్ ఎస్పీ రావు, జిమ్సర్ డీవీఎల్ విభాగాధిపతి డాక్టర్ బీవీఆర్ రామచంద్ర మాట్లాడుతూ 12 నుంచి 14 ఏళ్ల వయస్సు గల పిల్లలకు వచ్చే చర్మ వ్యాధులపై వైద్యులకు అవగాహన కల్పించారు.

భవిష్యత్‌పై ఆందోళనతో ఉక్కు ఉద్యోగులు

ఉక్కుటౌన్‌షిప్, మార్చి 24 : స్టీల్‌ప్లాంట్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా విభిన్న పరిస్థితులు నెలకొన్నాయి. ఉక్కు కర్మాగారాన్ని సమస్యలు చుట్టుముట్టడంతో ప్లాంట్ భవిష్యత్తుపై కార్మిక వర్గం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తుంది. ఒకపక్క ప్లాంట్ సమస్యలు, మరోపక్క ఉద్యోగుల ఇబ్బందులతో అసలు ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. దీంతో కర్మాగారంలో ఏ ఇద్దరు కలిసినా ప్లాంట్ భవిష్యత్తుపైనే చర్చించుకుంటుండడంతో పరిస్థితి ఏవిధంగా మారిందో అవగతమతుంది. స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తికి కావాల్సిన రా మెటీరియల్ సరిగ్గా రాకపోవడం, ఇనుప ఖనిజం నిల్వ లేకపోవడం వంటి కారణాలతో కర్మాగారంలో పూర్తి స్థాయి ఉత్పత్తి జరగడం లేదు. దీనికితోడు ప్రస్తుతం విద్యుత్ బిల్లు సమస్య ప్లాంట్‌పై మెడమీద కత్తిలా వేలాడుతోంది.. ఐరన్ ఓర్ పూర్తి స్థాయిలో వస్తేనే ఉత్పత్తి పూర్తి స్థాయిలో జరుగుతుంది. ఈ మధ్య కాలంలో విద్యుత్ సమస్య ఎక్కువైపోయింది. బొగ్గు సరిపడేలా ఉంటే ప్లాంట్ ఉత్పత్తికి కావాల్సిన విద్యుత్‌ను వినియోగించుకుని మిగులు విద్యుత్‌ను అమ్ముకునే పరిస్థితి ఉంది. కానీ అందుకు తగ్గ వనరులు ప్లాంట్‌లో కల్పించడం లేదు.

సినిమా గైడ్

● **ఓం భీం బుష్ :** మెలోడి, సంగం, కామేశ్వరి, శారద, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), నరసింహ (గోపాలపట్నం), లిఖిత (శ్రీహరిపురం), శ్రీకన్య-2 (గాజువాక), దుర్గ (మధురవాడ), సీతారామయ్య (పరవాడ), అరుణ (పెదగంట్యాడ), తాతా (తగరపువలస)

● **భీమా :** రమాదేవి, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), శ్రీనరసింహ (గోపాలపట్నం), హెవెన్ (గాజువాక), రాములమ్మ (తగరపువలస)

● **లైన్ మ్యాన్ :** లీలామహల్, మోహిని కాంప్లెక్స్ (గాజువాక)

● **యమధీర :** మౌర్య (గోపాలపట్నం)

● **గామి :** జగదాంబ, లక్ష్మీకాంత్ (గాజువాక)

● **ప్రేమలు :** శ్రీవెంకటేశ్వర, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), లక్ష్మి (గాజువాక), నటరాజ్ (పెందుర్తి), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సప్తగిరి (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 23, టమాటా 16, వంకాయలు (తెలుపు) 22, వంకాయలు (నలుపు) 22, బెండకాయలు 24, పచ్చిమిర్చి 46, కాకరకాయలు 28, బీరకాయలు 38, ఆనపకాయలు 12, కాలీఫ్లవర్ 20, క్యాబేజ్ 18, క్యారెట్ 30, దొండకాయలు 22, బంగాళా దుంపలు 21, అరటికాయ (పె)7, మునక్కాడలు (కిలో) 38, అల్లం (పాతది) 144, బరబటి 18, ముల్లంగి 16, నిమ్మకాయలు (కిలో) 90, గోరుచిక్కుడు 34, దోస కాయలు 20, వెల్లుల్లి (పెద్దవి) 144, కొబ్బరికాయ (పెద్దది) 22, బీన్స్ (పెన్సిల్) 50, ఆగాకర 52, పొటల్స్ 76, కీరదోస 24, కాప్సికమ్ 56, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 50, చిలగడదుంపలు 30, కంద 60, దేముడు చిక్కుడు 54, కొండఉసిరి 65, కరివేపాకు (కిలో) 50, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 55, బూడిద గుమ్మడి కాయ 30, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 35.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	415
విజయనగరం	419
శ్రీకాకుళం	419

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	107
ఫారం ధర	--	127
విత్ స్కిన్	--	224
స్కిన్‌లెస్	--	234

మరికొన్ని సిటీ వార్తలు పేజీ 3 లో..



మాట్లాడుతున్న ఈఓ శ్రీనివాసమూర్తి



యాగశాలలో ఏర్పాటు చేస్తున్న హోమ కుండాలు

నారసింహ మహా యజ్ఞానికి విస్తృత ఏర్పాట్లు

ఆలయ ఈఓ శ్రీనివాసమూర్తి

సింహాచలం, మార్చి 24 : సింహగిరిపై ఈనెల 26 నుంచి లోక కల్యాణార్థం జరిగే శ్రీ సుదర్శన నారసింహ మహా యజ్ఞానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని సింహాచలం దేవస్థానం ఈఓ శ్రీనివాసమూర్తి తెలిపారు. ఆదివారం ఆయన ఆలయ అధికారులు, పాలక మండలి సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంగళవారం నుంచి వచ్చేనెల 1 వరకు మహా యజ్ఞం జరుగుతుందన్నారు. యజ్ఞానికి అంతరాలయంలో మూలవిరాట్ వద్ద ఉత్సవాంగీకారం జరిపి రుత్విక్వరణం, మృత్సంగ్రహణము, అంకురారోపణములతో శ్రీకారం చుడతామన్నారు. 27న ఉదయం 7 గంటలకు యాగశాల ప్రవేశం, అగ్నిమథనం, ధ్వజారోహణము, హవనం ప్రారంభమవుతాయని చెప్పారు. అక్కడి నుంచి 31 వరకు ప్రతిరోజూ ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు భక్తులతో స్వామివారి ప్రతిమకు పూజ, సుదర్శన, నారసింహమూర్తి మంత్రాలతో ప్రత్యేక హోమాధికలు నిర్వహించి, మధ్యాహ్నం 12 గంటలకు లఘు పూర్ణాహుతి జరుపుతామని తెలిపారు. అలాగే సాయంత్రం 5 గంటలకు తిరిగి రెండు గంటల పాటు హోమాలు జరిపి పూర్ణాహుతి చేస్తారన్నారు. ఏప్రిల్ 1న ఉదయం 9.12 గంటలకు మహా పూర్ణాహుతితో యజ్ఞం పూర్తవుతుందన్నారు. ఆగమ శాస్త్ర విధానంలో తూర్పున రుగ్వేదం,దక్షిణాన యజుర్వేదం, పశ్చిమాన సామవేదం, ఉత్తరాన అధర్వవేద పారాయణలు యాగశాలలో ప్రతి నిత్యం జరుగుతాయని, వాటితో పాటు భగవద్విషయం, భాగవతం, ఇతిహాస, పురాణాదులు పారాయణలు జరిపేందుకు నిష్ణాతులై పండితులను రప్పిస్తున్నామని చెప్పారు.

స్వామివారికి వాహన సేవలు

యజ్ఞం జరిగే ఐదు రోజులు ప్రతిరోజూ సాయంత్రం 5 గంటలకు వాహన సేవలు జరపాలని నిర్ణయించామన్నారు. వాటిలో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని ఉభయ దేవేరులతో శోభాయమానంగా అలంకరించి తొలిరోజున (27న) శేష వాహనంపై, 28న సర్వజన మనోరంజనం వాహనంపై, 29న సూర్యప్రభ వాహనంపై, 30న హనుమ వాహనంపై, 31న రజిత గరుడ వాహనంపై సింహగిరి మాడవీధుల్లో తిరువీధి ఉంటుందన్నారు.

భక్తులకు సౌకర్యాలు

యజ్ఞంలో పాల్గొనే భక్తులు దేవస్థానం నిర్ణయించిన రూ.3 వేలు చెల్లించి టికెటు తీసుకుని నలుగురు వరకు పాల్గొనేందుకు అవకాశం కల్పించినట్టు చెప్పారు. టికెట్లు సింహగిరిపై పాతకొత్త పీఆర్‌ఓ ఆఫీసు కౌంటర్ల వద్ద, కొండదిగువ శ్రీదేవి కాంప్లెక్స్‌లోని ప్రత్యేక కౌంటర్‌లోను లభిస్తాయన్నారు. టికెట్లు తీసుకున్న వారికి స్వామివారి దర్శనం కల్పించి అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నారు. 50 కిలోమీటర్ల దూరం నుంచి వచ్చే వారికి ముందురోజు రాత్రి ప్రత్యేక వసతి సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ సమావేశంలో ఆలయ స్థానాచార్యులు రాజగోపాల్, ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, కార్యనిర్వాహక ఇంజినీర్లు దండు గణ శ్రీనివాసరాజు, బండారు రాంబాబు, సహాయ కార్యనిర్వాహణాధికారులు పాలూరి నరసింగరావు, నరసింహరాజు, ఎస్. ఆనందకుమార్, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

కూటమి గెలిస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు : వెలగపూడి



సూపర్ సిక్స్ పథకాల గురించి ఓటర్లకు వివరిస్తున్న వెలగపూడి

ఆరిలోవ, మార్చి 24 : వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి గెలిస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు, ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. ఆదివారం 9వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి బుడుమూరు గోవింద్ ఆధ్వర్యంలో హనుమంతువాక జంక్షన్ నుంచి సింహగిరి కాలనీ వరకు నాయకులు భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజలకు కూటమి అధికారంలోకి వచ్చాక అమలు చేయనున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. తనను నాలుగో సారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కాగా ఈ సందర్భంగా వార్డులోని మహిళలు ఆయనకు హారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో 12 వార్డు ఇన్‌చార్జి ఒమ్మి అప్పలరాజు, 9వ వార్డు ఇన్‌చార్జి బుడుమూరు గోవింద్, 9వ వార్డు ప్రధాన కార్యదర్శి గెడ్డవలస వెంకటరావు. నాయకులు ఒమ్మి పోలారావు, ఏడువాక సన్యాసిరావు, బాదరు బారాజు, ఒమ్మి గోవిందరాజు, రాజేష్, భారతి పాల్గొన్నారు.

డ్రగ్స్ మాఫియా విస్తరణే వైసీపీ లక్ష్యం

భీమునిపట్నం, మార్చి 24 : విశాఖ కేంద్రంగా బ్రెజిల్ నుంచి దిగుమతి అయిన డ్రగ్స్‌ను చూస్తుంటే వైసీపీ డ్రగ్స్ మాఫియాను ఎంతగా విస్తరిస్తుందో అర్థమవుతుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. ఆదివారం ఆయన ఇక్కడి విలేకరులతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ఎలాగూ ఓటమి తప్పదన్న అనుమానంతో ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. అవకాశం ఉన్నంతవరకూ సంపాదించుకోవాలన్న ఆలోచన తప్ప రాష్ట్ర ప్రజల భవిష్యత్తు పట్టడం లేదని విమర్శించారు. యువతను డ్రగ్స్‌కు అలవాటు చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేయాలన్న వైసీపీ దుర్బుద్ధిని ప్రజలు గమనించాలని కోరారు. రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండా లన్నా.. యువతకు ఉపాధి అవకాశాలు పుష్కలంగా రావాలన్నా.. మహిళలకు రక్షణ వుండాలన్నా టీడీపీని గెలిపించాలని ఆయన కోరారు.

అతిశ్రీఘ్ర దర్శనం టికెట్లకు భక్తుల నిరీక్షణ



టికెట్ల కౌంటర్ వద్ద భక్తుల పడిగాపులు

సింహాచలం, మార్చి 24 : వరాహలక్ష్మీనృసింహస్వామి అతిశ్రీఘ్ర దర్శనం టికెట్ల కోసం భక్తులు చాలాసేపు నిరీక్షించాల్సి వచ్చింది. సింహగిరిపై అతిశ్రీఘ్ర దర్శనం పేరుతో రూ.300 టికెట్లు విక్రయిస్తుంటారు. ప్రస్తుతం దేవస్థానంలో అన్ని రకాల టికెట్లను ఆన్‌లైన్‌లో విక్రయిస్తున్నారు. అయితే ఇటీవల వెబ్‌సైట్ సక్రమంగా పనిచేయకపోవడంతో టికెట్ల విక్రయాల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. ఆదివారం మధ్యాహ్నం రాజభోగం నివేదన తరువాత భక్తులు అతిశ్రీఘ్ర దర్శనం టికెట్ల కోసం కౌంటర్ వద్దకు వెళ్లగా వెబ్‌సైట్ పని చేయలేదు. దీంతో సుమారు 40 నిమిషాల పాటు నిరీక్షించారు. ఆన్‌లైన్‌లో టికెట్ల విక్రయాలకు ఇబ్బంది కలిగినప్పుడు అధికారులు ప్రత్యామ్నాయంగా ఆఫ్‌లైన్‌లో విక్రయించాల్సి ఉంది. కానీ అలా చేయకపోవడంతో భక్తులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

నేడు మద్దిలో అయ్యప్ప జన్మదిన వేడుకలు

పద్మనాభం, మార్చి 24 : మద్దిలోని అయ్యప్పస్వామి ధర్మశాస్త్రా పీఠంలో సోమవారం అయ్యప్ప జన్మదిన వేడుకలు నిర్వహించడానికి ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చేసింది. ఉదయం గణపతి పూజ, పుణ్యాహవచనం, గణపతి, అయ్యప్ప హోమం, స్వామికి పంచామృతాభిషేకాలు నిర్వహిస్తారు. పూర్ణాహుతి, ప్రసాద వితరణ అనంతరం మధ్యాహ్నం భారీ అన్నదానం చేపడతారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కమిటీ సభ్యులు కోరారు. అలాగే పద్మనాభంలోని అయ్యప్ప పీఠం సభ్యులు కూడా స్వామివారి జయంతి వేడుకలు నిర్వహించి, పలు సేవా కార్యక్రమాలు చేపట్టనున్నారు.

జూపార్కుకు సందర్శకుల తాకిడి

ఆరిలోవ, మార్చి 24 : నగరంలోని జూపార్కుకు ఆదివారం సందర్శకుల తాకిడి పెరిగింది. సుమారు మూడు వేల నాలుగు వందల ఎనభై ఏడు మంది పర్యాటకులు జూను సందర్శించారు. వారి వద్ద నుంచి రూ. 3.12 లక్షల మేర ఆదాయం సమకూరినట్టు జూ క్యూరేటర్ డాక్టర్ నందనీ సలారీయా తెలిపారు.

ఆక్రమణలో చిల్లపేట చెరువు



నిర్మాణాల కోసం చదును చేసిన స్థలం

తగరపువలస, మార్చి 24 : తగరపువలస, భీమిలి ప్రధాన రహదారిలో ఉన్న చిల్లపేట చెరువు ఆక్రమణకు గురవుతోంది. కొందరు చెరువు స్థలాన్ని ఆక్రమించి, యథేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నారు. రెండేళ్ల క్రితం ఇలానే దుకాణం నిర్మించగా స్థానికుల ఫిర్యాదు మేరకు జీవీఎంసీ అధికారులు పొక్లెయిన్ పెట్టి తొలగించారు. ఇటీవల చాలామంది ఈ స్థలంలో నిర్మాణాలు చేపడుతున్నారు. కొందరు స్థలాన్ని చదును చేసి నిర్మాణాలకు సిద్ధపడగా, మరికొందరు నిర్మాణాలు చేపడుతున్నారు.వీటిపై అధికారులకు ఫిర్యాదులు వెళ్లినా.. చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చెరువు ప్రాంతంలో కొంతభాగం దేవాదాయ శాఖకు చెందిన లంగర్‌ఖానా సత్రం భూములు కూడా ఉన్నాయి. ఆయా స్థలాలు తమవంటే తమవని దేవాదాయ శాఖ, జీవీఎంసీ అధికారులు వాదనలు ఆడుకోవడం ఆక్రమణదారులకు వరంగా మారింది. ఈ చెరువును హైదరాబాద్‌లోని ట్యాంకుబండ్ తరహాలో అభివృద్ధి చేయడానికి రూ.50కోట్ల వ్యయంతో కార్యాచరణ రూపొందించారు. ఈమేరకు గట్టు మీద రహదారి నిర్మాణం కూడా పూర్తి చేశారు. ఇది ఆక్రమణదారులకు అనుకూలంగా మారింది. ఇక్కడ స్థలాలకు ధర పెరగడంతో వ్యాపార సముదాయాలుగా మార్పు చేయడానికి కొంతమంది ప్రయత్నాలు ప్రారంభిస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి ఆక్రమణలను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

అప్పన్నకు స్వర్ణ పుష్పార్చన



పూజ చేస్తున్న అర్చకుడు

సింహాచలం, మార్చి 24 : వరాహలక్ష్మీనృసింహస్వామికి ఆర్జిత సేవల్లో భాగంగా ఆదివారం స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. వేకువజామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తిచేశారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. ఆలయ పద్మనిధి (బాండాగారం) నుంచి పసిడి సంపెంగలు తీసి భక్తులతో స్పృశింపజేసి బేడామండప ప్రదక్షిణ జరిపారు. ప్రత్యక్షంగా పాల్గొన్న భక్తుల గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు. అనంతరం నృసింహ అష్టోత్తర శతనామావళి పఠిస్తూ నామానికొక పసిడి సంపెంగలతో స్వామిని అర్చించారు. మంత్రపుష్పం, కర్పూర నీరాజనాలిచ్చిన తరువాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. అనంతరం అదే వేదికపై ఆర్జిత నిత్య కల్యాణం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.

అలరించిన నృత్య ప్రదర్శనలు



నృత్య ప్రదర్శనలో కళాకారులు

మధురవాడ, మార్చి 24 : వారాంతపు వినోద కార్యక్రమాల్లో భాగంగా మధురవాడ శిల్పారామంలో ఆదివారం నగరానికి చెందిన సిద్ధేంద్రయోగి నాట్యాలయం కళాకారులు శాస్త్రీయ నృత్యాలు ప్రదర్శించారు. గణపతి కౌతంతో ప్రారంభమైన ఈ ప్రదర్శనలో మర్కతమణి, తారంగం, సాధుజంగమ ఆదిదేవుడు.., గోదాదేవి వచ్చెనమ్మ తదితర కీర్తనలకు కళాకారులు నృత్యరీతులు సమకూర్చారు. ఈ కార్యక్రమంలో కళాకారులు నవ్యశ్రీ, సౌజన్య, శిరీష, మౌనిక, సంజన, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.


సింహాచలంలో తరచూ ట్రాఫిక్ ఇక్కట్లు



ట్రాఫిక్ వల్ల ప్రధాన రహదారిలో నిలిచిన వాహనాలు

సింహాచలం, మార్చి 24 : వరాహలక్ష్మీనృసింహస్వామి దర్శనానికి వచ్చే భక్తులు కొండ దిగువన నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ఏడాది నవంబరు నుంచి బీఆర్‌టీఎస్ సింహాచలం కారిడార్ నిర్మాణాన్ని వేగవంతం చేసిన జీవీఎంసీ అధికారులు గోశాల కూడలి నుంచి పాత అడివివరం వరకు రోడ్డుకి రెండువైపులా లోతుగా తవ్వకాలు జరిపారు. వాటిని పూడ్చి రోడ్డు నిర్మాణం చేపట్టడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది దీంతో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే శని, ఆదివారాలతో పాటు వివాహాది శుభముహార్తాలు ఎక్కువగా ఉన్న రోజుల్లో వాహనాల రాకపోకలు స్తంభించిపోతున్నాయి. ఆదివారం కూడా అదే పరిస్థితి నెలకొంది. గోపాలపట్నం ట్రాఫిక్ పోలీసులు ఉన్నప్పటికీ ఆర్‌టీసీ కాంప్లెక్స్ నుంచి కాపువీధి చింతచెట్టు కూడలి వరకు ట్రాఫిక్‌కు పలుమార్లు తీవ్ర అంతరాయం కలగడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

సాగర్‌నగర్‌లో హోలీ సంబరాలు



శ్రీనితాయి గౌరంగలకు అభిషేకాలు

సాగర్‌నగర్/ఎండాడ, మార్చి 24 : సాగర్‌నగర్‌లోని సాయి ప్రియా బీచ్ రిసార్ట్‌లో హరేకృష్ణ మూమ్మెంట్ ఆధ్వర్యంలో ఆదివారం హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా శ్రీనితాయి గౌరంగ (శ్రీకృష్ణ బలరాం) విగ్రహాలకు సప్త నదుల జలాలతో పాటు 30 రకాల పుష్పాలతో అభిషేకాలు చేశారు. అనంతరం నగర సంకీర్తనలు, నృత్యాలతో ప్రాంగణమంతా హోరెత్తింది. ఈ కార్యక్రమంలో హరేకృష్ణ మూమ్మెంట్ విశాఖ అధ్యక్షుడు డాక్టర్ నిష్కించిన భక్తదాస, యదురాజా దాస, 500 మంది యువకులు పాల్గొన్నారు.

మరమ్మతుకు గురైన దేవస్థానం బస్సు



సింహాచలం, మార్చి 24 : సింహాచలం దేవస్థానం రవాణా విభాగానికి చెందిన బస్సు 20 రోజులుగా మరమ్మతుకు గురై సింహగిరి బస్టాండ్‌లో నిలిచిపోయింది. బస్సు యాక్సిల్ విరిగిపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని తెలుస్తోంది. దేవస్థానానికి చెందిన బస్సులు, కార్లు, ట్రాక్టర్లు వంటి వాహనాల మర మ్మతుకు ప్రత్యేకంగా గ్యారేజీ ఉంది. దీని నిర్వాహణకు ఈఈ, ఫిట్టర్, మెకానిక్, క్లీనర్స్ వంటి వ్యవస్థను లక్షలాది రూపాయలతో దేవస్థానం నిర్వహిస్తోంది. ఇంతటి సిస్టమ్ ఉన్నప్పటికీ బస్సుకు మరమ్మతు చేయకపోవడం పట్ల విమ ర్శలు వ్యక్తమవుతున్నాయి. బస్సు మరమ్మతుకు గురవ్వడంతో దేవస్థానానికి ఆర్థికంగా నష్టం వాటిల్లడంతో పాటు భక్తుల రాకపోకలకు ఇబ్బందులు ఏర్ప డుతున్నాయి. కాగా దేవస్థానం అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజు ఆలోచనల మేరకు పాలక మండలి సమావేశంలో ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు తీర్మానం చేసి ఆరు నెలలు కావస్తోంది. బస్సుల తయారీ సంస్థకు దేవస్థానం ఇప్పటికే లక్షలాది రూపాయలు అడ్వాన్సుగా చెల్లించినప్పటికీ నూతన బస్సులు రాకపోవడం వెనుక అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు.

ఎన్నికల్లో పోటీ చేస్తాం : మాజీ సైనికులు



సమావేశానికి హాజరైన మాజీ సైనికులు

భీమునిపట్నం (రూరల్), మార్చి 24 : వచ్చే ఎన్నికల్లో భీమిలి అసెంబ్లీ స్థానం నుంచి మాజీ సైనికుల తరఫున అభ్యర్థిని నిలబెట్టాలని మాజీ సైనికులు తీర్మానించారు. ఆదివారం వారు సుత్తమ్మతల్లి గుడి ఆవరణలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గుడివాడ, చిప్పాడ, మూలకుద్దు, చిల్లపేట, ఎగువపేట తదితర గ్రామాల్లో సైన్యంలో పనిచేసి పదవీ విరమణ చేసిన వారు సుమారు ఏడు వేల మంది ఉన్నారని, వారి కుటుంబీకులు మరో 20 వేల మంది వరకు ఉంటారని చెప్పారు. తమ సంక్షేమాన్ని గత కొంతకాలంగా ఏ రాజకీయ పార్టీ పట్టించుకోకపోవడంతో ఈసారి ఎన్నికల్లో తమ తరఫున స్వతంత్ర్య అభ్యర్థిని ఎన్నికల్లో పోటీకి నిలబెట్టనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు గురవారెడ్డి, వి. ఆదినారాయణ, సూరిబాబు, శ్రీనివాసరావు, రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

క్షయ నివారణపై అవగాహన ర్యాలీ



భీమిలిలో ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

భీమునిపట్నం, మార్చి 24 : పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ప్రపంచ క్షయ నివారణ దినోత్సవంగా ఆదివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ ఎం. ఫణికుమార్ మాట్లాడుతూ నాలుగు వారాలకు మించి దగ్గు ఉంటే వెంటనే కఫం పరీక్షలు చేసుకోవాలని చెప్పారు. క్రమం తప్పకుండా మందులు వాడితే వ్యాధి నయం అవుతుందన్నారు. 2030 నాటికి ఈ వ్యాధిని పూర్తిగా నివారించాలంటే ప్రతి ఒక్కరికి దీనిపై అవగాహన అవసరమని తెలిపారు. కార్యక్రమంలో టిబి యూనిట్ సిబ్బంది ప్రేమ్‌కుమార్, చక్రవర్తి, వై. మీనాక్షి, ఝాన్సీ, పాల్గొన్నారు.

సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం



వ్రతంలో పాల్గొన్న భక్తులు

భీమునిపట్నం,మార్చి 24 : పట్టణంలోని సాగర తిరుమల క్షేత్రంలో వెలసిన పద్మావతి, గోదా సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం సామూహిక సత్యనారాయణ వ్రతము నిర్వహించారు. తెల్లవారుజామున ఐదున్నర గంటలకు శ్రీవారికి సుప్రభాత సేవ, ప్రభాత ఆరాధనలు, నిత్య పూజలు చేశారు. అనంతరం పండితుల వేదమంత్రోచ్చరణలతో సామూహిక సత్యనారాయణ వ్రతము చేపట్టారు. రాత్రి సహస్ర దీపాలంకరణ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గాడు అప్పలనాయుడు, గౌరవాధ్యక్షుడు ఆదిమూలం నాగరాజు, ప్రధాన కార్యదర్శి ధనాలకోటి చందు, కోశాధికారి ముమ్మిడిశెట్టి సత్యానందరావు, కార్పొరేటర్ గాడు చిన్నికుమారిలక్ష్మి, ఉప్పాడ వెంకట అప్పలరెడ్డి, సులోచన, నాయకులు కె. ముత్యాలరావు, వై.హరి, కె. సన్నిబాబు, ఎం. శంకర్, జి. ఆనంద్, కె.అప్పన్న, కె. లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా మట్టల ఆదివారం



భీమిలిలో మట్టలతో ర్యాలీ చేస్తున్న క్రైస్తవులు

భీమునిపట్నం/ఆరిలోవ, మార్చి 24 : పట్టణంలోని ఆంధ్రా బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో మట్టల ఆదివారం పండుగ ఘనంగా నిర్వహించారు. క్రైస్తవులంతా మట్టలను పూలతో అలంకరించి, ఏసుక్రీస్తు గీతాలు ఆలపిస్తూ.. పురవీధుల్లో ర్యాలీ చేశారు.క్రీస్తు జయ ప్రవేశాన్ని తెలియజేస్తూ, దావీదు కుమారుని జయం సర్వోన్నతమైన స్థలంలో జయం అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో చర్చి పాస్టర్ విజయ్‌కుమార్, చర్చి సంఘం అధ్యక్షుడు లివింగ్‌స్టన్ నతానియేలు, కార్యదర్శి కె. ప్రేమానందరావు, కోశాధికారి జి. డేవిడ్ బెరక్యా, వైస్ ప్రెసిడెంట్ విజయమ్మ రోనాల్డ్, జాయింట్ సెక్రటరీ జేడీ ఆనంద్, జాయింట్ ట్రెజరర్ ఎం. రామారావు పాల్గొన్నారు. అలాగే పెదగదిలిలోని ఇమాన్యుల్ చర్చి ఆధ్వర్యంలోనూ మట్టల ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈత మట్టలకు పూలు అలంకరించి క్రీస్తు గీతాలు ఆలపిస్తూ వీధుల్లో ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ ఎస్తేర్‌రాణి, బ్రదర్ ఇమాన్యుల్, పెదగదిలి, పాత డెయిరీ ఫారం, ఆదర్శనగర్, తోటగరువు ప్రాంతాలకు చెందిన క్రైస్తవులు పాల్గొన్నారు. పెదగదిలి సాలిపేట కొండవాలు ప్రాంతంలో ఉన్న ఈశ్వరిదేవీ నగరంలోని నోబుల్ చర్చి ఆధ్వర్యంలో కూడా ఈ పండగ చేశారు.

టీడీపీ ఎన్నికల కార్యాలయం ప్రారంభం వాయిదా

ఎంవీపీ కాలనీ, మార్చి 24 : టీడీపీ ఎంపీ అభ్యర్థి ఎం. శ్రీభరత్ ఎంవీపీ కాలనీలో ఆదివారం ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించడానికి ఏర్పాట్లు చేయగా అధికారుల నుంచి అనుమతి రాకపోవడంతో చివరి క్షణంలో వాయిదా వేశారు. ఎన్నికల కమిషన్, పోలీసుల అనుమతి తప్పనిసరి కావడంతో అనుమతుల కోసం ప్రయత్నించినా, సకాలంలో లభించకపోవడంతో ప్రారంభోత్సవాన్ని నిలుపుదల చేశారు. అప్పటికే కార్యకర్తలు, నాయకులు కార్యాలయానికి చేరుకున్నారు. వాయిదా పడడంతో నిరాశతో వెనుతిరిగారు. త్వరలోనే అనుమతులు వచ్చాక కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్టు నాయకులు వెల్లడించారు.